18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 25 మార్చి 2025 | పేజీలు 11

## కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరణ

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఒంటిమిట్ట కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. ఛైర్మన్ మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుండి 14 వరకు కోదండ రాముని బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయన్నారు. ఏప్రిల్ 5వ తేదీన అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 9న హనుమంత వాహనం, ఏప్రిల్ 10న గరుడ వాహనం, ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందు కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఏప్రిల్ 12న రథోత్సవం, ఏప్రిల్ 14న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓ జె.శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జెఈఓ వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.









## రాష్ట్ర సరిహద్దు దాటిన సీఐఎస్ఎఫ్ కోస్టల్ సైక్లో థాన్

8లో

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 59 వినతులు

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహిం చిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదికకు 59 వినతులు వచ్చా యని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమ వారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 8మంది తమ సమస్యలు తెలుప గా, 51మంది నేరుగా వచ్చి వినతులు సమర్పి ంచారు. డిప్యూటీమేయర్లు ముద్ర నారాయణ, కార్పొరేటర్ రాధాకృష్ణ పాల్గొని పెండింగ్‌లో ఉన్న టీడీఆర్ బాండ్లు

మిగతా 2లో



## రూ.5,258.68 కోట్లతో టీటీడీ 2025-26 బడ్జెట్

### టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

**తిరుమల, మేజర్‌న్యూస్:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి 5,258.68 కోట్ల బడ్జెట్‌ను టీటీడీ ధర్మకర్తల మండలి ఆమోదించిందని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసిందని ఆయన వివరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈఓ శ్యామలరావుతో కలిసి సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. పోటు కార్మికులకు మరింత మెరుగైన వైద్య సహాయంతో పాటు జీతం పెంపుపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఈఓకు ఆదేశం. కొడంగల్, కరీంనగర్, ఉపమాక, అనకాపల్లె, కర్నూలు, ధర్మవరం, తలకోన, తిరుపతి గంగమ్మ ఆలయాల పునః నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించేందుకు ఆమోదం. శ్రీవారి అన్నప్రసాదాలకు ఆర్గానిక్ ఉత్పత్తులకు సంబంధించిన దాతల డొనేషన్ పాసు బుక్కులను రద్దు చేయాలని నిర్ణయం. తిరుమలలోని వీఐపీ, నాన్ వీఐపీ అతిథి గృహాలలో కొన్నింటిని తొలగించి పునఃనిర్మాణం చేపట్టేందుకు, మరి కొన్నింటిని ఆధునీకరించేందుకు నిర్ణయం. తిరుపతిలో అలిపిరి వద్ద సైన్స్‌సిటీ, మ్యూజియం ఏర్పాటుకు గతంలో కేటాయించిన 20 ఎకరాల భూమి రద్దు చేస్తూ నిర్ణయం. తిరుమలలో లైసెన్స్‌లేని హాకర్స్‌ను గుర్తించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం. వృద్ధులు, ప్రత్యేక ప్రతిభా వంతులకు ఆఫ్‌లైన్‌లో శ్రీవారి దర్శనం కల్పించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని నిర్ణయం. భక్తుల విజ్ఞప్తి మేరకు ఉదయం 5.30 గంటలకు శ్రీవారి బ్రేక్ దర్శనం సమయం మార్చే అంశాన్ని పరిశీలనకు నిర్ణయం. టీటీడీ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సుపథం ద్వారా ఆరు టికెట్లు మంజూరు చేయాలని నిర్ణయం. టీటీడీ కళాశాలలో

మిగతా 2లో



## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి : ఎస్పీ



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు ఆదేశించారు. సోమవారం జిల్లా నలుమూలల నుంచి

మిగతా 2లో



### రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.26 (మంగళవారం)
సెహరి : 4.58 (బుధవారం)

## రూ.5,258.68 కోట్లతో టీటీడీ 2025-26 బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న 151 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం.నూతన ఆగమ సలహామండలి మండలి ఏర్పాటుకు ఆమోదం. తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులకు రూ.కోటి మంజూరుకు ఆమోదం. సమావేశానికి ముందు టీటీడీ ఆస్థాన విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించిన పాలకమండలి.

## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్పీ అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర రాజుని డి.టి.సి. డి.ఎస్పీ జె.రాంబాబు ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే తమ లక్ష్యం అని ఎస్పీ తెలిపారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

## ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా డాక్టర్ శ్రీహరి రావు

**తిరుపతి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా తిరుపతికి చెందిన డాక్టర్ శ్రీహరి రావు నియమితులయ్యారు.



అనేక సంవత్సరాలుగా బిజెపిలో ఉంటూ పార్టీ బలోపేతానికి విశేష సేవలను అందించారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం సోమవారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా 6 మందిని నియమించింది. వారిలో ఒకరుగా శ్రీహరిరావుకి అవకాశం కల్పించింది. ఆయనను బిజెపి జిల్లా సాంస్కృతి విభాగం అధ్యక్షులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ రేపు జరిగే మెడికల్ కౌన్సిల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలలో శ్రీహరి రావు చైర్మన్గా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా మాజీ ఉపాధ్యక్షులు కట్టమంచి చంద్రబాబు యాదవ్ ఉత్సవానుల సుబ్రహ్మణ్యం యాదవ్ బిజెపి నార్త్ మండల అధ్యక్షుడు లోక ప్రభాకర్ నాయుడు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి మల్లారపు రవిప్రసాద్, బిజెపి సెంట్రల్ మండల ప్రధాన కార్యదర్శి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జయంత్ కుమార్, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

## క్వాలిటీ, క్వాంటిటీలకు కేరాఫ్ శ్రీవిఘ్నేశ్వర ఫిల్లింగ్ స్టేషన్

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** గత 16 సంవత్సరాలుగా క్వాలిటీ, క్వాంటిటీలతో చిట్టమూరు మండలం కొత్తగుంటలోని శ్రీ విఘ్నేశ్వర ఫీల్లింగ్ స్టేషన్‌ను నడుపుతున్నట్లు పెట్రోల్ బంకు అధినేత దువ్వూరు గీత సోమవారం మేజర్‌న్యూస్‌కు తెలిపారు. పెట్రోల్ బంకును నియమ, నిబంధనలకు లోబడి నడుపుతున్నామన్న ప్రొప్రైటర్ గీత తాము ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా వ్యాపారం చేస్తున్నామన్నారు. అనుమానాలేవైనా ఉంటే పరిశీలన చేసుకోవచ్చన్నారు. నిరాధారమైన ఆరోపణలతో బురదచల్లడం మంచి పద్ధతి కాదన్నారు.

## అధికారులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ ధర్నా

**సాగరమాలదారి పనులు అడ్డగింత**

**సర్వీస్ రోడ్డు కావాలంటూ నిరసనకుదిగిన రైతులు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మండలం సాగరమాల జాతీయ రహదారి బాధిత రైతులు చిలమత్తూరు వద్ద పనులను ఆపి నిరసనకు దిగారు. రైతుల గ్రామలనుండి పంట పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్లు వేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సాగరమాల జాతీయ రహ దారి బాధిత రైతులు హెచ్చరి కలు చేశారు. రైతుల పొలాలకు సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయ కుండా నిర్మాణ పనులు చేస్తుండడంతో సోమ వారం పలు గ్రామాల



కు చెందిన రైతులు రోడ్డు పనులను నిలిపి వేసి టిప్పర్‌లను సైతం అడ్డుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. చిలమత్తూరు గ్రామ సమీపంలో సాగరమాల రోడ్డు పనుల వద్ద పనులు చేపట్టేందుకు గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్‌లను అడ్డుకుని పనులు నిలిపివేసి పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు వాకాటి సుధాకర్‌రెడ్డి, సన్నారెడ్డి హరినాథ్‌రెడ్డి, జలదంకి వెంకటకృష్ణారెడ్డి, చిలమత్తూరు రత్నయ్య, ఎం వెంకయ్య, శ్యామ్‌కుమార్‌రెడ్డి తదితర రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ మొదటగా రైతుల వద్ద నుంచి పొలాలు సేకరించే సమయంలో తమ పొలాలకు రోడ్డు పక్కన సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేస్తామని ఆర్డీఓతో పాటు తహశీల్దార్‌లు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే రోడ్డు నిర్మాణ పనులు చేస్తూ రైతులకు సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయకుండా 13 అడుగుల ఎత్తులో రోడ్డు నిర్మాణ పనులు చేస్తూ రెండు పక్కల పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతుండ డంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయకుంటే పనులను పూర్తి స్థాయిలో అడ్డుకుని ఆందోళనను ఉదృతం చేస్తామన్నారు. ఈ నిరసనలో నాయుడుపేట నుండి తూర్పు కనుమూరు వరకు ఉన్న రైతాంగం పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 59 వినతులు

(మొదటిపేజీ తరువాయి)

వెంటనే మంజూరు చేసేలా తగుచర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ టిటిడి పరిపాలనా భవనం పక్కన వేసిన రోడ్డున పూర్తిగా వేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని, టీడీఆర్ బాండ్లు ఇప్పించాలని, ఇండ్ల కొరకు డబ్బులు కట్టామనీ డబ్బులు ఇప్పించాలని, పద్మావతి నగర్‌లో నీటి వసతి కల్పించాలని, తమ స్థలంలో నిర్మించుకున్న ప్రహరిని ఎటువంటి నోటీసులు లేకుండా తొలగించారని, తన భర్త మునిసిపల్ వాహనం ప్రమాదంలో మరణించారని తనకు న్యాయం చేయాలని, వినాయక స్వామి గుడి నిర్మాణం చేస్తుంటే ఆటంకం కల్పిస్తున్నారని, కొత్తపల్లి నలంద స్కూల్ ప్రాంగణాన్ని నలంద నగర్ గా పేరు మార్చాలని, నగరంలో నీటి వ్యాపారం ఎక్కువ కావడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, డీఈలు, ఏసిపిలు ఉన్నారు.



## క్రీడా పోటీలలో ఎన్‌బికేఆర్ విద్యార్థుల అద్భుత ప్రదర్శన



**కోట మేజర్‌న్యూస్:** ఈ నెల 21, 22, 23 తేదిలలో జె.ఎన్.టి.యు కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కలికిరి నందు నిర్వహించిన 12వ జె.ఎన్.టి.యు అంతర కళాశాల క్రీడా పోటీలలో సుమారు 800 మందిక్రీడాకారులు 33 కళాశాలల నుంచి పాల్గొన్నారని, అందులో కోట మండలం విద్యానగర్లోని ఎన్బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన తమ క్రీడాకారులు పాల్గొని బహుమతులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. టేబుల్ టెన్నిస్ (మెన్ సింగిల్స్) నందు ఏ చందు ద్వితీయ సంవత్సరం ఎ.ఐ.డి.ఎస్, టేబుల్ టెన్నిస్ (మెన్- డబుల్స్ ) నందు ఏ చందు ద్వితీయ సంవత్సరం ఎ.ఐ. డి.ఎస్, కే. వంశీధర్ రెడ్డి చివరి సంవత్సరం సివిల్, టేబుల్ టెన్నిస్ (ఉమెన్ సింగిల్స్) నందు ఎస్. చందన ద్వితీయ సంవత్సరం ఈ.సి.ఈ., హ్యాండ్ బాల్ (మహిళల జట్టు) బి.మనోప్రియ, గాయత్రి, షేక్ నజీమ (సి.ఎస్.ఈ), ఐ.ఇందువర్శిని (ఈ.సి.ఈ.), వి.వెంకట సౌమ్య (సి.ఎస్.), బి.వర్షిత (ఈ.సి.ఈ.), పీ.అర్యశ్రీ (సి.ఎస్.ఈ. డేటాసైన్స్), ఏ.లోకేశ్వరి(ఎ.ఐ.డి.ఎస్), పి.మౌనిక (ఈ.సి.ఈ.), పి.లక్ష్మీ ప్రియ (ఈ.సి.ఈ.) ద్వితీయ బహుమతులు గెలుపొందారని కళాశాల వ్యాయామ విద్య విభాగాదిపతి డాక్టర్ వి. మల్లికార్జున రెడ్డి తెలిపారు. బహుమతులు సాధించిన క్రీడాకారు లందరినీ కళాశాల సంచలాకులు డాక్టర్ వి. విజయ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ పి.డి.లు కే.శోభ రాణి, పి.రాముకుమార్, అన్ని విభాగాల అధిపతులు అభినందిచారు.

## అధికారి వేధింపులు చిరుద్యోగి ఆత్మహత్యాయత్నం



**గూడూరు, మేజర్‌న్యూస్:** వాణిజ్య పన్నుల శాఖాధికారి వేధింపులతో కార్యాయలంలో పని చేసే చిరుద్యోగి ఏసురత్నం ఆత్మహత్యాయత్నం చేయడం సంసచలనం కలిగించింది. సోమవారం మద్యాహ్నం కార్యాలయ ఆవరణంలోనే పై అధికారి వేదింపులకు నిరసనగా నిద్ర మాత్రలు మింగినట్లు తెల్సింది. సకాలంలో స్పందించిన కార్యాలయ సిబ్బంది ప్రాంతీయ వైద్యశాలకు తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. సంఘటనపై ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలను విడగొడుతున్నారు

**వాకాడు, మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల మాదిగలు అన్నదమ్ముల్లాగా ఉంటే సపరేటుగా మాలలను విడగొడుతున్నారని, కనురెప్పల సైగలో మెలకువతో ఉండి ఎస్సీ వర్గీకరణ జరగకుండా సాధించుకోవాల్సిన అవసరం వచ్చిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ రిటైర్డ్ కమిషనర్ డాక్టర్ రామకృష్ణారావు పిలుపునిచ్చారు. సోమవారం వాకాడు ఇరిగేషన్ అతిథి గృహంలో సమాజ చైతన్య సమితి ఆధ్వర్యంలో కోట,వాకాడు, చిట్టమూరు మండలాల మాలల నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ రామకృష్ణారావు మాట్లాడుతూ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు మాలలు ఉంటే కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలకు పెంపుడు తొత్తులుగా వ్యవహరిస్తు రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. సిగ్గుచేటుగా ఖండిస్తున్నానన్నారు. వెలుగులోకి రండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసత్వాన్ని పునికి పుచ్చుకోండి మాలల్ని కాపాడుకుందాం, బావి తరాలకు ఒకే నినాదం ఎస్సీ కులం చెప్పుకునేట్టు చేద్దాం నిరూపించుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు. కలిసికట్టుగా మాల జాతిని కాపాడుకుందాం అని తెలిపారు. రాజ్యాంగం లేకపోతే కనీసం వార్డ్ మెంబర్ కూడా మీరు గెలవగలుగుతారా గుర్తుంచుకోవాల్సిన అవసరం వచ్చిందని డాక్టర్ రామకృష్ణారావు ఆవేదన పరిస్తూ అగ్రవర్ణాలు చేతిలో ఉంటే మన భవిష్యత్తు బానిస బతుకు కాదా



మరి గుర్తించుకోండి అని బాధ ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ చైతన్య సమితి ద్వారా మాలలకు అవగాహన గ్రామస్థాయి నుండి, ఢిల్లీ వరకు తెలిపేలా మాలలందరూ నడుము కట్టుకొని ముందుకు సాగుతామని పిలుపునిచ్చారు, రిజర్వేషన్ ఆగేదాకా పోరాడుదాం అని ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా అడిషనల్ జనరల్ సెక్రెటరీ కృష్ణ, సమాజ చైతన్య సమితి ప్రధాన కార్యదర్శి రంగనాథ్, పలువురు నాయకులు మాలలకి జరుగుతున్న ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాల నాయకులు గాయం ఏడుకొండలు, లాయర్ రమణయ్య, వసంత్ కుమార్, కారల్, ప్రతాప్, జనార్ధన్, గాయం ప్రసాద్, కోటయ్య, కోటేశ్వరావు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బీకెఆర్ నాన్ టీచింగ్ సమస్యలను పరిష్కరించండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ నియోజకవర్గ నాయకులు శశికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకి ఎన్.బి.కె.ఆర్ నాన్ టీచింగ్ స్టాఫ్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, సీపీఐ నాయకులతో కలిసి వినతి పత్రం అందచేశారు. గుంటూరు లేబర్ కోర్టు ఇచ్చిన తీర్పును కళాశాల యాజమాన్యం వెంటనే అమలు పరచాలని కోరారు. యాజమాన్యం నిరంకుశ వైఖరిని మార్చుకొని ఉద్యోగులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.కె.ఆర్ నాన్ టీచింగ్ స్టాఫ్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు రాయపు ఆదెయ్య, సెక్రటరీ వెంకట రామిరెడ్డి, మెంబర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## చెట్టు నరికిన వారిపై చర్యలు తీసుకోండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కేశవకుప్పం పంచాయతీలో మర్రిమాను ఇండ్లు సమీపంలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏడు సంవత్సరాల క్రితం గ్రామస్తులతో కలిపి చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే మర్రిమ్మరిల్లు గ్రామానికి చెందిన హేమావతి కొంతమంది వ్యక్తులు కలిసి చెట్లు నరికి వేశారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చెట్లు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అని చెప్తున్నా ప్రభుత్వం చెప్తున్నా, దీనికి భిన్నంగా గ్రామంలో చెట్లు నరికి వేశారు. దీనిపై స్థానిక శాసనసభ్యులు, ఎన్‌జిటి చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో గ్రామ సచివాలయంలో ఫిర్యాదు చేసినట్లు దామోదర్ రాజు ప్రకటన తెలిపారు.



## టీటీడీకి 16.67లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** విజయవాడకు చెందిన ఎన్.శ్రీరామ్‌ప్రసాద్ సోమవారం వేంకటేశ్వర





అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10,01,116లు విరాళంగా అందించారు. కాకినాడకు చెందిన ఎలైట్ ఇన్స్ట్రుమెంట్స్ మేనేజింగ్ పార్టనర్ సూర్య నారాయణ రెడ్డి రూ.6,66,000 టీటీడీకి విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుకు విరాళం డీడీలను అందజేశారు. దాతలను టీటీడీ చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి పాల్గొన్నారు.

## తెలుగుదేశం సభ్యత్వం కార్యకర్తలో ధీమా : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరికి పార్టీ ధీమా ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి కేంద్ర పార్టీ కార్యాలయం నుండి వచ్చిన సభ్యత్వ కార్డులను అందచేశారు. క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు, పోలింగ్ బూత్ కన్వీనర్లతో సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి మెంబర్షిప్ కార్డులను అందించాలని కోరారు. సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందన్న ధీమా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేవం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాగరమాల రహదారి పనులు అడ్డగింత
### సర్వీస్ రహదారి ఇవ్వండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** కృష్ణపట్నం పోర్టుకు నిర్మిస్తున్న సాగరమాల, భారతమాల రహదారులకు గ్రామాల వద్ద సర్వీస్ రహదారుల సౌకర్యం కల్పించాలని గ్రామీణ ప్రజలు ధర్నా నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం బల్లవోలు చింతవరం గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న పై వంతెన వద్ద బల్లవోలు గ్రామస్తులు ఆందోళన చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ సాగరమాల, భారతమాల రహదారులు నిర్మాణం కోసం తమ భూములు తీసుకుని పెద్దల కోసం రహదారులు వేస్తార అని ప్రశ్నించారు. ఈ రహదారులపై తమ వామనాలకు అవకాశం కల్పించాలని అందుకు ప్రధాన గ్రామాల వద్ద అయినా సర్వీస్ రహదారులు నిర్మించాలని డిమాండ్ చేశారు. సాగరమాల రహదారితోపాటు భారతమాల రహదారిపై కూడ కర్లపూడి గ్రామం వద్ద కూడ సర్వీస్ రహదారి అవసరాన్ని గుర్తించి ఎన్‌హెచ్‌ఎఐ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## వేగంగా కట్టమంచి చెరువులో పూడికతీత, సుందరీకరణ పనులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు కట్టమంచి చెరువులో పూడికతీత, సుందరీకరణ పనులు వేగంగా చేపట్టాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో కలిసి చెరువును పరిశీలించారు. వేసవి నేపథ్యంలో చెరువులో పూడికతీత పనులు వేగంగా చేపట్టాలన్నారు. పూడికతీత పనులను కలెక్టర్ ఇదివరకే ఆదేశాలు ఇచ్చి ప్రారంభించడం జరిగిందని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. చెరువులో పూడిక తొలగించి వీలైనంత ఎక్కువ నీరు నిల్వ చేరేలా చూడాలన్నారు. ఇదే సమయంలో ఎన్టీఆర్ జలాశయం నీటితో కట్టమంచి చెరువును నింపడం ద్వారా చెరువు కింద బోర్లను రీఛార్జ్ చేయాలన్నారు. వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా వేగంగా చర్యలు చేపట్టాలన్నారు. కట్టమంచి చెరువు సుందరీకరణ పనులపై అధికారులతో చర్చించారు. చెరువు పుష్కలంగా నీటితో నిండితే బోటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ మురళి, డీఈ హీరాలాల్, ఏఈ హీరా తదితరులు పాల్గొన్నారు.



## ముద్దాయిపై పీడీ యాక్ట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణాకు పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న తమిళనాడుకు చెందిన శివమణి గోవిందన్ ఎలియాస్ శివమణిపై పీడీయాక్ట్‌ను టాస్క్ ఫోర్సు అధికారులు అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణ అమలులో భాగంగా టాస్క్‌ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా నమోదైన కేసులను నిరూపించే విధంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన కేసుల్లో ముద్దాయిగా ఉన్న శివమణి గోవిందన్‌ను అరెస్టు చేశారు. ఇతను తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునా మత్తూరు తాలూకా, అత్తిపట్టు పోస్టులోని నల్లపట్టు గ్రామానికి చెందిన వ్యక్తి. ఇతనిపై పీడీ యాక్ట్‌కు టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తి విలువైన ఎర్రచందనాన్ని కొల్లగొడుతూ అటవీ వన్యమృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. ఇతనిని పీడీ యాక్ట్ అమలులో భాగంగా కోర్టు ఆదేశాల మేరకు కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా స్మగ్లర్లపై పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనకాడబోమని, టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు, ఎస్పీ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే కొంతమంది నిందితులకు జైలు శిక్షలు పడుతున్నాయని గుర్తు చేశారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**గూడూరు మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పలువురు బాధితులకు మంజూరైన 24 లక్షల 32 వేల 734 రూపాయుల 29 చెక్కలను ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పంపిణీ చేశారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందచేస్తూ తమ ప్రభుత్వం పేదలకు అన్ని విధాలసహాయ సహకారాలు అందిస్తుందన్నారు. గూడూరు పట్టణంకు చెందిన కిర్తిపాటి చంద్రమోహన్ రాజుకి రూ.123890, తూపిలి పద్మకి రూ.84037లు, చిట్టెటి పోలమ్మ రూ.21960, ఎస్‌కెఅబ్దుల్ జబ్బార్‌కి రూ.93733, మాధ వయ్యకి రూ.125976, వెంకట ప్రసాద్‌బాబు రూ.125976లు మంజూరైనట్లు తెలిపారు. గూడూరు మండలం తిరువెంగలాయపల్లి పోలయ్య రూ.41250, బుచ్చినారాయణ రూ.160299, శ్రీనివాసులు రెడ్డికి రూ.141853, తిప్పవరప్పాడు వెంకటసుబ్బారెడ్డికి రూ.70262, సుదర్శనమ్మ రూ.41441, విందూరు అనురాధ రూ.45729లకు చెక్కులు అందచేశారు. చిల్లకూరు మండలం బల్లవోలు వెంకటసుబ్బయ్య రూ.143234, వరగలి శ్యామలమ్మ రూ.27114, అన్నంగి అరుణ రూ.201453లు, కోట మండలం గూడలి ఎర్రచంద్రశేఖర్ రెడ్డి రూ.62160, చీకలదిబ్బ విజయ్ కుమార్ రూ.17598లు, వాకాడు మండలం అందలమాల నాగమ్మ రూ.46800, కల్లూరు వెంకటేశ్వర్లు రూ.141662లు, చిట్టమూరు కోర సురేష్ రూ.12546, షాజహాన్ రూ.31377, కలగుర్తిపాడు సుబ్బారావు రూ.83743, ఎల్లూరు తీపలపూడి మంగమ్మ 50895, సోమసముద్రం నెల్లిపూడి పద్మమ్మ రూ.43795, యాకసిరి రాఘవేంద్రలకు రూ.65874ల చెక్కులను అందజేశారు.



## ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** జాతీయ క్షయ నివారణ కార్యక్రమం కార్వేటి నగరం సమాజక ఆరోగ్య కేంద్రం, కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ సమాజిక బాధ్యత, మన అందరి పంతం టీబీ అంతం, టీబీ ఓడిపోతుంది దేశం గెలుస్తుంది. మీకు టీబీ (ట్యూబర్క్యులోసిస్) గురించి ఇంకా ఎక్కువ సమాచారం కావాలంటే, లక్షణాలు, నిర్ధారణ, నివారణ, చికిత్స లక్షణాలు విస్తృత సమాచారం టీబీ అనేది ఒక సంక్రమణ వ్యాధి కాబట్టి, దీని లక్షణాలను సకాలంలో గుర్తించడం చాలా ముఖ్యం. ఈ వ్యాధి యొక్క లక్షణాలు సాధారణంగా నెమ్మదిగా కనిపిస్తాయి, కాబట్టి చాలా మంది దీన్ని మొదట్లో సాధారణ జలుబు లేదా దగ్గుగా అనుకుని పట్టించుకోరు. కానీ ఈ లక్షణాలు ఎక్కువ కాలం ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించడం అవసరం.

**ప్రధాన లక్షణాలు.. దీర్ఘకాలిక దగ్గు:** టీబీ ఉన్నవారికి రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉంటుంది. ఈ దగ్గు మొదట్లో పొడిగా ఉండొచ్చు, కానీ తర్వాత కఫం లేదా రక్తం కూడా రావచ్చు. రక్తం రావడం అంటే వ్యాధి తీవ్ర స్థాయిలో ఉందని సూచన.

**జ్వరం...** సాయంత్రం లేదా రాత్రి సమయంలో తేలికపాటి జ్వరం రావడం ఒక సాధారణ లక్షణం. ఈ జ్వరం వచ్చి వచ్చి పోతూ ఉంటుంది. ఎటువంటి కారణం లేకుండా బరువు తగ్గడం, ఆకలి మందగించడం టీబీ యొక్క ముఖ్య సంకేతాలు. అలసట, బలహీనత రోజంతా అలసటగా ఉండడం, పని చేయడానికి శక్తి లేకపోవడం కూడా ఈ వ్యాధి లక్షణాలు.

**ఛాతీనొప్పి..** ఊపిరి తీసుకునేటప్పుడు లేదా దగ్గినప్పుడు ఛాతీలో




నొప్పి రావచ్చు. రాత్రిపూట అధికంగా చెమటలు పట్టడం కూడా ఒక సంకేతం.

**నివారణ చర్యలు..** మంచి గాలి ప్రసరణ ఇళ్లలో, పని ప్రదేశాల్లో తగినంత గాలి ఉండేలా చూడాలి. గదులను మూసివేసి ఉంచకూడదు. టీబీ రోగులు దగ్గేటప్పుడు లేదా తుమ్మేటప్పుడు నోటికి మాస్క్ లేదా గుడ్డ ఉంచాలి. రోగనిరోధక శక్తిని పెంచడానికి పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తినాలి. పిల్లలకు జన్మించిన వెంటనే బీసీజీ టీకా వేయడం వల్ల తీవ్రమైన టీబీ రాకుండా కాపాడవచ్చు. ఇది భారత దేశంలో ఉచితంగా అందుబాటులో ఉంది. చాలా మంది రోగులు మందులు మధ్యలో ఆపేస్తారు, దీనివల్ల వ్యాధి తిరిగి వచ్చి, ఔషధ నిరోధకత పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు తక్కువగా ఉండటం. సమాజంలో టీబీ గురించి అవగాహన లేకపోవడం. కార్యక్రమం డాక్టర్ భాగ్యలక్ష్మి మేడం, డాక్టర్ లక్ష్మి పతి సార్ డాక్టర్ శృతి భాగ్యం డాక్టర్ గోపినాథ్ డాక్టర్ యూసుఫ్ డాక్టర్ మురళి, డాక్టర్ వీర పాండియన్, డాక్టర్ భువనేశ్వరి సిహెచ్‌ఓ రాజేశ్వరి, త్యాగు గౌరీ, చిట్టెమ్మ, హేమలత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ 2025 పరీక్షకు బిసి, ఈడబ్ల్యూసి విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ

**- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** మెగా డీఎస్సీ 2025 పరీక్షకు సిద్ధం అవుతున్న బిసి, ఈ డబ్ల్యూసి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమం చేపడుతున్నదని, అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ లేదా ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీ వారై టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోదలచిన వారు 2025 మార్చి 10 నుండి దరఖాస్తులను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి, చిత్తూరు కార్యాలయంలో సమర్పించాలన్నారు. దరఖాస్తు సమయంలో కుల, జన్మస్థల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు టెట్ అర్హత ధృవీకరణ పత్రం సమర్పించాలని, దరఖాస్తు చివరి తేదీని త్వరలో తెలియజేస్తామన్నారు. దరఖాస్తు, కోచింగ్ సంబంధించి తదితర సమాచారానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమము, సాధికారత అధికారి,చిత్తూరు కార్యాలయము నందు గాని లేదా ఫోన్ నెంబర్ 9177429494 లకు సంప్రదించగలరని తెలిపారు.

## పిజిఆర్ఎస్ వినతులను సత్వరమే పరిష్కరించండి

**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, డి ఆర్ ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని,ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలు సలహాలు చాలా విలువైనవి

**- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తుది ఓటర్ జాబితా తయారీ చేశాం**
**- జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలు సలహాలు చాలా విలువైనవని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు బియల్‌ఓలు డోర్ టూ డోర్ వెరిఫికేషన్ చేసిన తర్వాతనే తుది ఓటరు జాబితా 6 జనవరి 2025 విడుదల చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా తయారీ, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ బి యల్ ఓ లు డోర్ టూ డోర్ వేరిపికేషన్ చేసిన తర్వాత నే ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తుది ఓటరు జాబితా విడుదల చేసి ఈ సి కి పంపడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు ఇచ్చే సూచనలను సలహాలను ఈసీకి పంపడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం ఓటర్లు - 18,04,229 మంది, 8,78,321 మంది పురుషులు,9,25,735 మంది స్త్రీ లు,173 మంది థర్డ్ జెండర్స్,295 మంది యన్‌ఆర్‌ఐ లు, 18 - 19 సంవత్సరాల వయస్సు ఉన్న ఓటర్లు 20,547 మంది ఉన్నారన్నారు. 29 నవంబర్ 2024 నుండి 21మార్చి 2025 వరకు జిల్లాలో ఫారం 6,7,మరియు 8 సంబంధించి 10,384 దరఖాస్తులు రావడం జరిగింది అందులో 6007 దరఖాస్తులను పరిష్కరం చేయడం జరిగిందని, నిబంధనల మేరకు లేని 1396 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, 2987 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. 7 నియోజకవర్గాలలో 42 మంది ఏ ఈ ఆర్ ఓ లు,2141 మంది బి యల్ ఓ లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు తరుచుగా రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించే వారమన్నారు. ఎన్నికల అనంతరం జిల్లాలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఓటరు జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల మార్పులు, ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు వంటి అంశాలపై రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ఆదేశించి ఉన్నారని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు,బి యల్ ఓ లు అన్నిచోట్ల ఉన్నారన్నారని,ఓటర్ జాబితా లో మరణించిన వారిని, వివాహాలైన వారిని, వేరే చోటకు వెళ్లిన వారి పేర్లను ఓటరు జాబితా నుండి తొలగించుట వంటి అంశాలపై ఏప్రిల్ 14వ తేదీ వరకు బి యల్ ఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. పోలింగ్ కేంద్రంలో 800 నుండి 1200 మంది ఓటర్లు కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే అదనంగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్, పవన్ కుమార్, సిబ్బంది, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి జిల్లా అధ్యక్షుడు నగేష్, బహుజన సమాజ్ వాదీ పార్టీ నుంచి శశికుమార్,బిజెపి నుండి వరప్రసాద్, కమ్యూనిస్టు పార్టీ నుంచి జిల్లా సెక్రెటరీ వందవాసి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నుంచి జిల్లా చైర్మన్ , లీగల్ సెల్ బి రవి, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ చంగయ్య, వైయస్సార్ పార్టీ వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ నుంచి జిల్లా జనరల్ సెక్రెటరీ తులసి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నాలుగురోజుల పర్యటనను విజయవంతం చేయండి : ఎమ్మెల్సీ శ్రీకాంత్



**కుప్పం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి 26వ తేదీ నుండి నాలుగు రోజుల పాటు కుప్పంలో పర్యటించనున్నట్టు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనలేని కృషి చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రతి మూడు మాసాలకు ఒక్కసారి కుప్పంలో పర్యటిస్తానని భువనమ్మ ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఆమె ఇచ్చిన మాట ప్రకారం ఆనాటి నుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి కుప్పం విచ్చేస్తున్నారని, ఇందులో భాగంగా ఈనెల 26వ తేదీ నుండి నాలుగు రోజులపాటు కుప్పంలో పర్యటించడానికి నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా తొలి రోజు గుడిపల్లి మండలంలోని అగస్త్య ఫౌండేషన్ లో పర్యటించి, గుడిచెంబగిరి గ్రామంలో మహిళలతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం పిఇఎస్ వైద్య కళాశాలకు చేరుకుని, స్థానిక టిడిపి నాయకులతో సమావేశం ముగించుకుని, అక్కడే బస చేయనున్నట్టు తెలిపారు. రెండవ రోజు స్థానిక ప్రజల నుండి వినతుల స్వీకరణతో కార్యక్రమాన్ని ప్రారంభించి, పట్టణంలో ఇండియన్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు. అలాగే కడా కార్యాలయానికి చేరుకుని, పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నారని, ఆపై మండల పరిధిలోని కృష్ణదాసనపల్లి, జరుగు పంచాయతీలలో పర్యటించి మహిళలతో ముఖాముఖి నిర్వహించనున్నట్టు తెలిపారు. మూడవరోజు శాంతిపురం మండలం, రామకుప్పం మండలాల పరిధిలో పర్యటించి మహిళలతో ముఖాముఖి కార్యక్రమాలతోపాటు రైతులను సంప్రదించి, మల్బరీ పంట పై విచారించనున్నట్టు తెలిపారు. అలాగే కుప్పం నియోజకవర్గ పరిధిలోనూతనంగా నిర్మిస్తున్న ఇంటి పనులను సైతం పరిశీలించనున్నట్టు తెలిపారు. చివరి రోజున ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున సేవా కార్యక్రమాలను నిర్వహించి, తిరుగు పయనమవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు చంద్రశేఖర్, మహేంద్ర, ప్రేమ్ కుమార్, విశ్వనాథ్ నాయుడు, బాబు నాయుడు, సాంబశివం, గిరి, సుబ్బు, కదిరప్ప, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులకు ఇంటి పట్టాలిచ్చారని తహశీల్దార్‌కి ఫిర్యాదు



**ఎస్‌ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని తయ్యూరు పంచాయతీ బసిరెడ్డిపల్లి వద్ద చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి రోడ్డుపక్కన గత ప్రభుత్వంలో జగనన్న గృహ హక్కు పథకంలో అనర్హులకు ఇంటి పట్టాలు ఇచ్చారని ఎస్ఆర్ పురం మండలం టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నాగరాజు, తయ్యూరు చెందిన వారు సోమవారం తాహసిల్దార్ కు దృష్టికి తీసుకువచ్చి చేశారు. అలాగే ఇచ్చిన పట్టా స్థలంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని మట్టి తరలిస్తున్న దృశ్యాన్ని చరవాణి ద్వారా వీడియోలను తాహసిల్దారుకు చూపారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ లోకనాథ పిళ్లై స్థానిక వీఆర్వో ని పిలిచి తయ్యూరు జగనన్న కాలనీలో ఇంటి స్థలాల జాబితాన్ని పరిశీలించాలని దానిపై తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనర్హుల ఇంటి పట్టాలు అంది ఉంటే వారిపై చర్య తీసుకుంటామని అర్హులకు ఇళ్ళ పట్టాలిస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. అలాగే ఎన్టీఆర్ కాలనీకి 76 సర్వే నెంబర్ లో 30 సెంట్లు, చొక్కామడుగు అంబేద్కర్ నగర్ కు గతంలో సర్వేనెంబర్97/4 లో సుమారు 40 సెంట్లు స్మశానానికి స్థలం కేటాయించి కొలతలు తీసి రాళు వేశారని అయితే అదే గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు రాళ్లను తొలగించి ఈ భూమిని ఆక్రమించుకొని ఇందులో టెంకాయ చెట్లు నాటేసారని స్థానిక ఎస్సీ సెల్ నాయకుడు కుమార్ మరి కొంతమంది తాహసిల్దార్ కు గ్రీవెన్స్ లో తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లామని చోక్కమడుగు కుమార్ తెలిపారు . అంబేద్కర్ మహనీయుని పేరుతో నిర్మించిన కాలనీకి అంతిమయాత్ర కు స్థలం లేకపోవడం అందులో స్మశానానికి కేటాయించి స్థలాన్ని అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఆక్రమించుకోవడం ఎంతవరకు సమంజసం దీనిని వెలుగులోకి తీయాలని శ్మశానానికి స్థలం కేటాయించాలని తహసిల్దార్‌ని కోరారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో మిత్ర బృందంతో కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ మీడియాతో మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖున నాపై జరిగిన భయంకరమైన దాడి నుంచి ఆ స్వామి నన్ను కాపాడిన స్వామి పదపద్మములకు నమస్కరించాలని తిరుమలకు వచ్చినట్లు తెలిపారు. అద్భుతమైన ఆశీర్వాదం, స్వామి వారి కళ్ళలో అనుగ్రహం కనిపించిందన్నారు. స్వామి వారి హుండీ కానుకలను ఇతర కార్యక్రమాలకు వాడకుండా ఆధ్యాత్మిక విషయాలు పెంపొందించే రీతిలో, సనాతన ధర్మాన్ని పెంపొందించే విధంగా కృషిచేయాలని సూచించారు. అలాగే సినీ నటుడు సుమన్ సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో మిత్ర బృందంతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల సుమన్ మీడియాతో మాట్లాడుతూ ఉగాదిని పురస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నట్లు సుమన్ తెలిపారు. రాజకీయం, సినిమా, ప్రజలు క్షేమంగా ఉండాలని విద్యార్థులు బాగా చదువుకోవాలని శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపారు. హిందీ, తెలుగులో విడుదల కానున్న కాంత అనే సినిమాలో లీడ్ రోల్ చేస్తున్నట్లు తెలిపారు. ధర్మస్థల నియోజకవర్గం అనే సినిమాలో మరో పాత్ర పోషిస్తున్నట్లు తెలిపిన ఆయన కన్నడ, మలయాళం సినిమాల్లో అనేక ప్రధాన పాత్రలు పోషిస్తున్నానన్నారు. ఇతర భాషల్లోని సినిమాల్లో నటిస్తూ చాలా బిజీగా ఉన్నానన్నారు. అన్నమయ్య, శ్రీ రామదాసు, శ్రీ సత్యనారణాయణ స్వామి వ్రతం వంటి సినిమాలు నటించి దైవిక పాత్రలు పోషించినట్లు ఆయన అన్నారు. తాను అనుకున్న దానికన్నా దేవుడు చాలా ఎక్కువ ఇచ్చాడని ఇందుకు తన తల్లితండ్రులు చేసిన పుణ్యమే కారణమన్నారు.





## అండగుండాల ఆర్‌అండ్‌బి రహదారిని
# పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని అక్కంపేట నుంచి అండగుండాల వరకు గల రోడ్డును సోమవారం సూళ్లూరు పేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పంచాయతీ నందు గల ప్రధాన సమస్యలైన రోడ్డులు, తాగునీటి సదుపాయం కల్పిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి మురళీకృష్ణ రెడ్డి, సెల్వం,శ్రీకాంత్ రెడ్డి,రాజా రెడ్డి,నీలకంఠన్, కళానిది, జీవా, రవి,రామ్మూర్తి, శ్యామ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,చంద్రయ్య, శివాజీ,రమేష్, విజయమ్మ,జైపాల్, చెంచురామయ్య, మురగన్, రమేష్, జయ చంద్రయ్య,మల్లికార్జున, వేణు, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై విజయోత్సవ సంబరాలు



పుంగనూరు, మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని గోకుల్ సర్కిల్ నందు ఎం ఆర్ పి ఎస్ నాయకులు మోదీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు రాష్ట్ర మొత్తం ఎంఆర్పిఎస్‌కు సంబంధించిన మాదిగలు విజయోత్సవాలు జరుపుకుంటున్నారన్నారు అందులో భాగంగానే సోమవారం గోకుల్ సర్కిల్ నందు విజయోత్సవ ర్యాలీ ప్రారంభించడం జరిగిందని దాదాపు 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఈ విజయమని ఈ బిల్లును పాస్ చేయించి నా మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు అలాగే మందకృష్ణ మాదిగను గూర్చి అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ స్ఫురిస్తూ ఆయన పేరును మాట్లాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సివి రెడ్డి పోలీస్ గిరి బిజెపి నాయకులు బిజెపి పట్టణ అధ్యక్షులు జగదీష్ మల్లికా రాణి నాగరాజా మాజీ అధ్యక్షులు బాబు జనసేన మండల అధ్యక్షుడు విరుపాక్షి హరినాయక్ బాలాజీ నాయక్ బొట్టు శీను పెద్ద సంఖ్యలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవ ర్యాలీ



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో ఆధునిక ఆరోగ్య కేంద్రం వద్ద గుడిపాల వైద్యాధికారి, డాక్టర్ సంధ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో గుడిపాల ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య మాట్లాడుతూ టీబి అంతం మన పంతం.టీబి మందులతో నయమవుతుందని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో టీబి పరీక్షలు ఉచితం. చీలా పల్లి నందు ఉచితంగా, గళ్ళ పరీక్ష, ఎక్రే, తీయబడును, రెండు వారాల్లోపు గల్లా జ్వరం రావడం ఆకలి తగ్గిపోవడం బరువు తగ్గడం అలాంటి లక్షణాలు ఉంటే వెంటనే గళ్ళ పరీక్ష చే పించుకోవాలని గుడీ పాల మండలంలో ఉన్న గ్రామ ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోమని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ చేసి అనంతరం మానవహారం చేసి అందిరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ విజయ, చంద్రశేఖర్, వెంకటేష్, వైద్య సిబ్బందులు ఆశలు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నివారణపై అవగాహన



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం కార్యక్రమం రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఛత్రప్రకాష్ రెడ్డి ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 2030 సంవత్సరం నాటికి క్షయవ్యాధి ని అంతం చేయాలనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయా లని డాక్టర్ పిలుపు నిచ్చారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండడం, దగ్గినపుడు గళ్ళ(తెమడ), రక్తం పడడం, తరచుగా జ్వరం రావడం,బరువు తగ్గడం, ఆకలి తగ్గడం ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించి దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ మునిసుబ్బరామి రెడ్డి, సి.హెచ్.ఓ హైమావతి, హెల్త్ సూపర్వైజర్లు నాగరాజు,కామరాజు, టి.బి సూపర్వైజర్ సుమశ్రీ, ఎఎన్ఎం లు,ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరిమాని గంగమ్మ హుండీ ఆదాయం రూ.1.20 లక్షలు



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆరిమాకుల పల్లెలో వెలసిన ఆరిమాని గంగమ్మ ఆలయం నందు సోమవారం అమ్మవారి ఉండి లెక్కింపు జిల్లా దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి జి సుబ్రహ్మణ్యం నాయుడు వారి పర్యవేక్షణలో ఉండి లెక్కించడం జరిగినది హుండీ ద్వారా రూ.1, 20,461లు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు . ఈ మొత్తాన్ని ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో తిమ్మారెడ్డి అర్చకులు వెంకటాచలపతి అయ్యంగార్ కమిటీ సభ్యులు హిమాచలపతి రెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు జలేంద్ర నాయుడు, వెంకట్రామయ్య, కే యం రవి, స్థానిక సర్పంచ్ దాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వేలం పాటలో రూ.3.51 కోట్ల ధర పలికిన తిరుచానూరు ప్రైవేట్ టూరిస్ట్ బస్టాండ్

**- చేజిక్కించుకున్న కూటమి నాయకుడు వెంకటేష్ రాయల్...**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గం తిరుచానూరు గ్రామపంచాయతీ ఆదాయం కలిగిన అతి పెద్ద పంచా యతీగా చెప్పవచ్చును, ఈ తిరుచానూరు పంచాయతీకి ఎక్కువ ఆదా యం చేకూరేది ప్రైవేట్ టూరిస్ట్ బస్టాండ్ వలన, దీనికి సంబంధించి సోమవారం తిరుచానూరు గ్రామపంచాయతీ ఆవరణంలో పంచా యతీ అధికారులు సురేష్ నాయుడు కార్యదర్శి మాధురి ఆధ్వర్యంలో వేలంపాటి నిర్వహించారు. అందులో సీల్డ్ టెండర్ ద్వారా ఒకరు రెండు కోట్ల 99 లక్షలు 70 రూపాయలకు టెండర్ వేయగా, మరొకరు రెండు కోట్ల 98 లక్షల రూపాయలకు టెండర్ వేయడం జరిగింది. అయితే ఓపెన్ గా నిర్వహించిన టెండర్ వేలంలో కూటమి నాయకులు తో పాటు ఇతర పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. అందులో తిరుచానూరు కూటమి పార్టీకి చెందిన వెంకటేష్ రాయల్ 3 కోట్ల 51 లక్షల రూపాయలకు తిరుచానూరు ప్రైవేట్ టూరిస్ట్ బస్టాండ్ వేలంలో పాడుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఈ తిరుచానూరు పంచాయతీలో టెండర్ వేయాలంటే అడ్డుకునేవారని, ఈ కూటమి ప్రభుత్వంలో ఎటువంటి అవరోధాలు లేకుండా ప్రతి ఒక్కరు వేలంలో పాల్గొనేలా వేలం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఈశ్వర్ రెడ్డి, గణపతి నాయుడు, శ్రీధర్ నాయుడు, మధు, మధు శేఖర్, హరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఎంతోమంది యువతకు స్ఫూర్తిదాయకం :ఎస్వీయు ఇంచార్జ్ వీసీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అమరవీరుడు భగత్ సింగ్ ఎంతోమంది యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను కొనసాగించాలని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాల యం ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్. అప్పారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం స్వాతంత్ర సమరయోధులైన షాహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని ఎస్వియు లోని కామర్స్ మేనేజ్మెంట్ అండ్ కంప్యూటర్ సైన్స్ కళాశాల నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇంచార్జ్ విసి అప్పారావు,కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పివి.నరసయ్య, కామర్స్ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ జయచంద్రా రెడ్డి,మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ రఘునాథరెడ్డి,కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ అంజన్ బాబు అమరవీరుల చిత్రపటా లకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ 23 ఏళ్ల ఆరు మాసాల వయసులో ఈ దేశ స్వాతంత్రం కోసం ఉరికంబాన్ని ముద్దాడారని,వారు చూపించిన తెగువల్లే నేడు మనమందరం ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని అనుభ విస్తున్నామన్నారు. విద్యార్థి సంఘ నాయకుడు భార్గవ్ సాయి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే భరతమా తకు బ్రిటిష్ బానిస సంకెళ్లను తెంచడానికి తన ప్రాణా లను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకించి,ఉద్యమించడం ఆయన పోరాట పటిమకు నిదర్శనమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధ్యాప కులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్మశానాలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలి: ఎమ్మెల్యే ఆదిమూలం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** శ్మశానాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధిపై జరిగిన సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహిం చారు. ముఖ్య అతిథులుగా జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సుందర రామిరెడ్డి, టిడిపి మాజీ మండలాధ్యక్షులు పరమశివం,మాజీ ఎంపీపీ మస్తాన్, వరదయ్యపాలెం టిడిపి మండలాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం తదితరులు హాజరయ్యారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికీ పలు స్మశానాల్లో సరైన వసతులు లేవన్నారు.కనీసం ప్రతి స్మశానాల్లో రోడ్లు, నీటి వసతి కల్పిం చడానికి బోర్లు వేయడంపై దృష్టి సారించాలని ఎంపిడిఓ చంద్రశేఖర్‌కు సూచించారు. ప్రతి మండలానికి ఇరిగేషన్ పనులకు మూడు కోట్ల రూపాయలు మంజూరు అయిందన్నారు. అలాగే బుచ్చినాయుడు కండ్రిగ, వరదయ్యపాలెం, నాగలాపురం,పిచ్చాటూరు మండల కేంద్రా ల్లో కొత్తగా బాలికల ఉన్నత పాఠశాలలను ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంజూరు చేశారన్నారు. సత్యవేడులో టీటీడీ కళ్యాణ మండప నిర్మాణం ఆగే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో రెవెన్యూ డిటి త్యాగరాజ్,వ్యవసాయ శాఖ ఏవో మురళి,పంచాయతీరాజ్ విస్తరణా ధికారి తరుణాక్ష రెడ్డి,వెలుగు కోఆర్డినేటర్ శివకుమార్,హౌసింగ్ ఇంచా ర్జి ఏఈ భానుప్రకాష్,ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ సభ్యుడు హేమ భూషణం, టిడిపి నాయకులు మురళి( కోళ్ల చిన్న)శశిమోహన్ నాయు డు, నారాయణ, రమణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ సమావేశానికి హాజరుకాండి

**– పార్టీ పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో క్లస్టర్లు, యూనిట్ బిఎల్ ఏలతో శ్రీకాళహస్తి పట్టణ కార్యాలయం సమావేశం జరుగుతుంది. అని శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం కుటుంబ సభ్యులు, సాధికార సారధులు. సభ్యత్వ నమోదు కార్డులు డిస్ట్రిబ్యూషన్ కావున ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఏజెంటు, యూనిట్టు ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.



## నల్ల గంగమ్మ జాతరలో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

**– డిఎస్పి కే నరసింహమూర్తి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పట్టణం పండుగ వాతావరణంలో నల్ల గంగమ్మ జాతరను నిర్వహించు కోవాలని శ్రీకాళహస్తి డిఎస్పి కె.నరసింహమూర్తి తెలిపారు. సోమవారం డిఎస్పి కార్యాలయంలో నల్ల గంగమ్మ జాతర నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి మాట్లాడుతూ పండుగ వాతావరణంలో నల్ల గంగమ్మ జాతరను నిర్వహించు కోవాలని, అదేవిధంగా జాతర నిర్వహణ కోసం ఎవరి దగ్గర బలవం తంగా వసూలు చేయకూడదని, నల్ల గంగమ్మ జాతర సందర్భంగా ఎవరైనా సరే మద్యం తాగి అల్లర్లకు పాల్పడడం , రెచ్చగొట్టడం , ఈ టీచింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందులో భాగంగా ఎనిమిది మంది వ్యక్తులను బైండోవర్ అయ్యారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నల్ల గంగమ్మ ను దర్శించుకుని సంప్రదాయ పద్ధతిలో జాతరను వైభవంగా జరుపుకోవాలని, పోలీసులకు అందరూ సహకరించాలని కోరారు.

## శ్రీవారి భక్తుల కోసం రోడ్డు నిర్మాణం కోసం భూ సర్వే



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో సాక్షాత్తు శ్రీవారు స్నానం చేసి నామాలు ధరించిన నామాల కాలువ గట్టుపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి అనేక ప్రాంతాల నుండి భక్తులు వస్తున్నారు. దారి సక్రమంగా లేకపోవడంతో స్వామి వారి దగ్గరికి చేరుకునేందుకు భక్తులు అనేక ఇబ్బందులు గురి అవుతున్నారు. వారి ఇబ్బందులను గుర్తించిన నడవలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సాయి ప్రసాద్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకుని వెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణం కోసం సర్వే చేపట్టి నివేదికను అందచేయాలని అధికారులు ఆదేశించారు. నడవలూరు గ్రామ సచివాలయ సిబ్బంది సోమవారం మండలంలోని కొత్త నెన్నూరు నుండి స్వామివారి దగ్గరికి రోడ్డు నిర్మాణం కోసం సర్వే చేపట్టారు.

## పండుగ వాతవరణంలో పాఠశాల వార్షికోత్సవం



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని వరిగ పల్లె ప్రాథమిక పాఠశాల లో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా పండుగ వాతవరణంలో జరిగినట్లు పాఠశాల హెచ్.యం. హిమబిందు తెలియజేసినారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అథితిగా పిఆర్‌టియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె.కనకాచారి, అతిథులు పాఠశాల కోఆప్షన్ నెంబర్ ఆన్ లైన్ సెంటర్ వరప్రసాద్, పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి,వైస్ చైర్మన్ శోభ విచ్చేసినారు. వీరు మూడు వేల విలువచేసే రైటింగ్ ప్యాడ్స్, క్యారియర్ బాక్స్ లు,పెన్నులు,పెన్సిల్స్, పౌచ్‌లు బాహుమతులుగాను, వివిధ ఆటపోటిలలో గెలుపొందిన విజేతలకు, ఎక్కువహాజరు నమోదు అయిన విద్యార్ధులకు ప్రసంశ పత్రాలు, విద్యార్ధులకు శుభ్రంగా రుచికరమైన మద్యాహ్నపు భోజనం చేస్తున్న మహిళకార్మికులకు,పాఠశాల పరిశుభ్రతచేసే మహిళకి నగదుగా బహుమతులు పి.ఆర్.టి.యు సంఘం పక్షాన అందించినట్లు హెచ్.యం.హిమ బిందు ఇచ్చినట్లు తెలిపినారు. పాఠశాల కమీటి వారు హ్యాపీ పాఠశాల వార్షికోత్సవ కేక్ కట్ చేసి విద్యార్థులకు,ఉపాధ్యయులకు,తల్లిదండ్రులు పంచిపెట్టినారు. ఈకార్యక్రమంలో సహెూపాధ్యయురాలు ఆఖిలండేశ్వరి నేర్పించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూడ ముచ్చటగా ఉండినది. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్, సిబ్బంది నిరూప, కమిటి సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## శ్రీ కొండమల్లీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు.సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్య నిర్వాహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## దిగువపల్లి పంచాయతీకి వేలంలో రూ. 13.75 లక్షల ఆదాయం



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని దిగువపల్లి పంచాయతీలో వివిధ వనరులకు నిర్వహించిన వేలం పాటల ద్వారా రూ 13.75.500లు ఆదాయంగా సమకూరినట్లు ఈవోఆర్డీ కృష్ణవేణి తెలిపారు సోమవారం దిగువపల్లి సచివాలయంలో నిర్వహించిన వేలం పాటల్లో సంవత్సర కాలం పాటు పంచాయతీ పరిధిలో ఐస్ క్రీములు విక్రయించుకునే హక్కుకు జరిగిన వేలంపాటలో మణికంఠ రూ 1,70,500లు హెచ్చుగా పడి పాటను దక్కించుకున్నారన్నారు. అదేవిధంగా పంచాయతీ పరిధిలోనే చికెన్ దుకాణాలు నిర్వహించుకునే హక్కును సోమశేఖర్ రూ 12,05,000లు హెచ్చుగా పాడారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ సచివాలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## ప్రపంచ టీబీ దినోత్సవ ర్యాలీ



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** ప్రపంచ టి బి దినోత్సవ సందర్భంగా చౌడేపల్లి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి పవన్ కుమార్ ప్రసంగిస్తూ 15 రోజులు మించి దగ్గు సాయంత్రం వేల జ్వరం గళ్ళలో రక్తం అకారణంగా బరువు తగ్గడం వంటివి క్షయ వ్యాధి లక్షణాలు అన్నారు. టి బి మందులు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా లభిస్తాయన్నారు. పుట్టిన బిడ్డకు తొలి రోజే టీకాలు వేయడంతో చిన్న వయసులో టి బి నుంచి రక్షణ కల్పించవచ్చునన్నారు. టి బి వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం నెలకు రూ 500లు అకౌంట్‌లో జమ చేస్తుందన్నారు. ఈ నగదును పౌష్టికాహారం కోసం వినియోగించించు కోవాలన్నారు. టి బి పేషెంట్ల వివరాలు నిక్షయ్ ఆప్‌లో వివరించారు. పేషెంట్లు పౌష్టికాహారంతో పాటు ప్రోటీన్లు ఎక్కువ గల పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓపార్వతమ్మ, పి హెచ్ ఎన్ కృష్ణవేణమ్మ, సూపర్ వైసర్ రెడ్డెమ్మ, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపంజాణి ఎస్సైగా ధనంజయరెడ్డి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి నూతన ఎస్ఐగా ఎన్ ధనుంజయ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు పోలీస్ సూపరింటెండెంట్ వారు ఇటీవల జరిపిన బదిలీల్లో భాగంగా చిత్తూరు విఆర్ నుండి పెద్దపంజాణి పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా ధనుంజయ రెడ్డి నియమితులయ్యారు.

## కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో పూజలు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న శివాలయంలో సోమవారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళ లు అధికల సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి ఎస్ వి వైద్య కళాశాలలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి ఎస్వీ వైద్య కళాశాల డాక్టర్ సుబ్బారావు పల్మోనాలజీ, హెచ్.ఓడి ఆధ్వర్యంలో సోమవారం 8 గంటలకు ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డా.చంద్రశేఖరన్, తిరుపతి జిల్లా వైద్యాధికారి డా . బాలకృష్ణ నాయక్, డా.మధుసూధన్, ఎస్ . వి.ఆర్.ఆర్ సూపరేటెండెంట్, ప్రెసిడెంట్ డా.అజయ్, అసోసియేట్ ప్రొఫెసర్,ఇతర ప్రోగ్రామ్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొనడం జరిగినది. ప్రతి సంవత్సరం మార్చి 24వ తేదిన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంగా నిర్వహిస్తారన్నారు. ఈ సంవత్సరం టిబి. దినోత్సవం యొక్క ఆశయం టి. బి. ని అంతం చేయగలం మనం లుకమిట్, ఇన్వెస్ట్, డెలివర్ అందించు సేవలతో ఈ భారీ ర్యాలీ ఎస్వీ వైద్య కళాశాల నుండి బయలుదేరి భువన విజయం ఆడిటోరియం వరకూ నిర్వహించడం జరిగిది. భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, టి బి వ్యాధిగ్రస్తులకు ప్రతినెల రూ. 500లు పౌష్టిక ఆహారంకు, ఉచిత మందులు ఇస్తున్నదని ఆయన తెలిపారు. ఈ సంవత్సర కాలం లో టిబి వ్యాధి నివారణ కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి, టిబి ముక్త్ భారత కార్యక్రమంలో ఎంపికైనపంచాయతీలకు అవార్డ్స్ ప్రధానం వచ్చిన అతిధుల చేతుల మీదుగా టీబీ పేషెంట్ లకు ప్రోటీన్ కిట్ లను,టీబీ చాంపియన్ లకు బహుమతులు అందజేశారు. పద్మావతి నర్సింగ్ కళాశాల విద్యార్థులచే టీబీ అవగాహన ప్రోగ్రాం నిర్వహించారు, ప్రజాప్రతినిధులు ప్రజలు, స్వచంద సేవా సంస్థలు, పాత్రికేయులు (ఎలక్ట్రానిక్ , ప్రింట్ మీడియా) పాల్గొని విజయంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డా.భారత్, డా. అనుపమ, డా. ఉదయ్ , పీజీ విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది, టీ బీ విభాగ సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్‌తోఫా పంపిణీ చేసిన వేణుగోపాల్ రెడ్డి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని చదల గ్రామంలో చౌడేశ్వరి దేవి కళా ప్రాంగణంలో జనసేన నేత ఎన్.వి.ఆర్ ట్రస్ట్ అధినేత వేణుగోపాల్ రెడ్డిరంజాన్ పర్వదినం సందర్భంగా చదళ్ల పరిసర ప్రాంతాలలోని 1000 ముస్లిం కుటుంబాలకు సోమవారం రంజాన్ తోపా అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలు వేరైనా అందరినీ తన కుటుంబ సభ్యులు గానే భావిస్తానని అన్నారు సమాజంలో పేదలు ఆర్తులకు చేయూతను అందించేందుకు తను ఎప్పుడు ముందుంటానని స్పష్టం చేశారు జనసేన నేత పవన్ కళ్యాణ్ సారథ్యంలో పుంగనూరు నియోజకవర్గంలో పేదల సంక్షేమ కార్యక్రమాలు రైతు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి రంజాన్ పండుగ నిర్వహించుకునేందుకు అవసరమైన నిత్యావసర సరుకులు కిట్లను తన చేతుల మీదుగా ప్రజలకు అందజేశారుముస్లింలు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్.వి.ఆర్ ట్రస్ట్ సభ్యులు శివ కుమార్ రెడ్డి నరేంద్ర రెడ్డి నారయణ రెడ్డి జనసేన మండలాధ్యక్షుడు విరూపాక్ష జయపాల్ రెడ్డినరేష్ చైతన్య రాయల్ కుమార సబ్బు హరి నాయక్ బాలాజీ నాయక్ మైనార్టీ సోదరులు కాలేష సద్దు సలీం నజీర్ ఇస్మాయిల్ అర్షద్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోనేటి

**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గంలోని 10 మంది బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ మొత్తం రూ.12,56,638ల చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంజూరు చేయించడంతో పాటు వాటిని వారి వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేస్తూ శభాష్ అనిపించుకున్నారు. నియోజకవర్గం లోని పలు మండలాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన 10 మంది లబ్దిదారులకు ఫండ్స్ అందజేశారు. సత్యవేడు మండలానికి చెందిన ఎం. చంద్రకు రూ.1, 95,999లు, డి.శివ. రూ.53,333లు, ఎం.ఈశ్వరయ్య రూ.51, 512లు, సి.నాగయ్య రూ.1,97,819లు నారాయణవనం మండలానికి చెందిన టీ.కే. దొరైరాజ్ రూ.30,000లు ఏ.కే.మలర్ కోడికి రూ.1,55,138లు వరదయ్యపాలెం మండలానికి చెందిన జి.మారెయ్యకు రూ.1,00,000లు, బి.అరుణకు రూ. 2,00,000లు, బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి చెందిన పి.మురళినాయుడుకు రూ.189523లు, కేవిబిపురం మండలానికి చెందిన ఎన్.గౌతమికి రూ. 83,314లు చొప్పున మొత్తం రూ.12,56,638లు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. లబ్దిదారులు మాట్లాడుతూ తమ కష్టాలను గుర్తించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేయించడంతో పాటు మా చేతికి చెక్కును అందించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన కోరిక మేరకు ఇంత మందికి ఇంత పెద్ద మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసి ఆదుకున్న చంద్రబాబు నాయుడుకి రుణపడి ఉంటానని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరాకామణి హుండీ ఆదాయం లెక్కింపు



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలోని కాలంగి నది ఒడ్డున వెలిసి ఉన్న ఆంధ్రా, తమిళనాడు, రాష్ట్రాల భక్తుల ఆరాధ దైవం సూళ్ళూరు చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలోని పరాకా మణి హుండి లెక్కిపు సోమవారం దేవదాయ శాఖ, ఇన్సె పెక్టర్ సి.హెచ్. శ్రీనివాసబాబు, సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి బి. ప్రసన్నలక్ష్మి సమక్షంలో హుండి లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. 47 రోజులకు గాను 23 లక్షల 11 వేల. 485 రూపాయలు నగదు, విదేశి కరిన్సి= మలేషియా 1 రింగ ట్స్, యు.యస్. డాలర్స్. 20 కెనడా డాలర్స్ 20, బంగారం 95 గ్రాములు, అదే విధంగా వెండి 210 గ్రాములుగా ఆదాయం చేకురింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, మెప్మా సభ్యులు, విశ్రాంతి బ్యాంక్ ఉద్యోగస్తులు, పాల్గొన్నారు.

## ఘనంగా హెూం మినిస్టర్ వంగలపూడి అనిత జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఇర్ల రాజా మాదిగ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి గవర్నమెంట్ హాస్పిటల్‌లో సూపర్డెంట్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో రోగులకు. గర్భిణీ స్త్రీలకు పండ్లు, బిస్కెట్లు, శీతలపానీయాలు అందజేసి, అనంతరం సన్నిధి వీధిలో అంబిలి స్వామి ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు మన్నేపల్లి ఈశ్వర్ మాదిగ, పట్టణ యువసేన అధ్యక్షులు పాలూరి వెంకట ముని మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి భక్తులందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**టీటీడీ ఆస్తుల పరిరక్షణే ప్రథమ బాధ్యత**

**అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు**

**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**



**తిరుమల. మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామి భక్తులందరికీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు. స్వామి వారి దయ, ఆశీస్సులతో ప్రపంచంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 21వ తేదీన తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా పలు ప్రధాన అంశాలపై స్పష్టత ఇచ్చారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు వాటిపై టిటిడి బోర్డు పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో ముంతాజ్ హెూటల్స్‌కు ఇచ్చిన భూ కేటాయింపులను రద్దు చేస్తున్నట్లు సిఎం ప్రకటించారు. భవిష్యత్తులో తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పరిధిలోని శ్రీవారి ఏడు కొండలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు చేపట్టకుండా నిర్దిష్టమైన కార్యాచరణ అమలు చేస్తున్నాము. ఇప్పటికే ఏడు కొండల ఆనుకుని వున్న భూముల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విభాగాలకు చెందిన భూములను టిటిడి స్వాధీనం చేసుకుని, వాటికి ప్రత్యామ్నాయంగా చూపడానికి, ఈ అంశంపై తదుపరి చర్యల కొరకు ప్రభుత్వానికి నివేదిస్తాం. ముందుముందు శ్రీవారి ఏడు కొండలకు ఆనుకుని వున్న భూములలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే జరిగేలా ధార్మిక చట్టాల్లో సవరణలు తీసుకొస్తాము. శ్రీవారికి దేశ వ్యాప్తంగా ఉన్న ఆస్తులను పరిరక్షించడం, వాటిని సద్వినియోగపరచడం ప్రధాన లక్ష్యంగా విస్తృత చర్యలు చేపడుతున్నాము. న్యాయస్థానాల్లో వివాదాల్లో ఉన్న స్వామివారి ఆస్తుల వివాదాలను వేగంగా విచారణ ప్రక్రియ పూర్తి అయ్యి సద్వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరుగుతుంది. శ్రీవారి పవిత్ర భూమిలో ఒక్క అంగుళం కూడా అనధికార ఆక్రమణలు ఉండకుండా చర్యలు తీసుకుంటాం. టిటిడిలో విధులు నిర్వహించే ఉద్యోగులు అందరూ హిందూ ధర్మానుసారం మాత్రమే ఉండేలా చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఇతర మతస్థులను వారి హెూదాకు తగినట్లుగా, వారి మనోభావాలకు భంగం కలగకుండా వివిధ ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా వారిని బదిలీ లేదా విఆర్‌ఎస్ ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో టిటిడి ఆలయాలు నిర్మించేందుకు ధృఢ సంకల్పంతో కార్యాచరణ అమలు చేస్తున్నాం. ఇందుకోసం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయా రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని కోరుతూ లేఖలు రాశాం. భూమి కేటాయింపులు అనుసరించి వేగంగా అన్ని రాష్ట్రాల రాజధానులలో శ్రీవారి ఆలయాల నిర్మాణాన్ని మొదలు పెడతాము. రాష్ట్రంలోని చిన్నచిన్న పట్టణాలు, గ్రామాలు, దళిత వాడల్లో ఆర్థిక స్థోమత లేక నిర్మాణంలో ఆగిపోయిన దేవాలయాలను, శిధిలావస్థకు చేరిన దేవాలయాలను పునరుద్ధరించాలని నిర్ణయించాం. కొత్త దేవాలయాల నిర్మాణ ప్రతిపాదనలకు కూడా ఆర్థిక సహకారం అందిస్తాం. ఈ కార్యక్రమాల కోసం శ్రీవాణి ట్రస్టు నుంచి ఆర్థిక సాయం అందించి, రాష్ట్రంలో దేవాలయాల పునరుద్ధరణ, నిర్మాణ కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయిస్తాము. ఈ ప్రక్రియకు టిటిడి అధిక ప్రాధాన్యత ఇస్తూ.. నిరంతరాయంగా, ఎక్కడా రాజీపడకుండా దేవాలయాల అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్రం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఇటీవల అమరావతిలో శ్రీవారి కళ్యాణ మహెూత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో శ్రీవారి కళ్యాణాలు వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపడతాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడురికి టిటిడి ధర్మకర్తల మండలి ధన్యవాదాలు తెలియజేస్తున్నది. ఈ సమావేశంలో టిటిడి ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జెఈఓ వీరబ్రహ్మం, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర సరిహద్దు దాటిన సీఐఎస్ఎఫ్ కోస్టల్ సైక్లో థాన్

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:**

భారత దేశ తీరప్రాంతాల భద్రత లక్షంగా పెట్టుకొని సీఐఎస్ఎఫ్ పోలీస్ బలగాల అద్వర్యంలో కలకత్తా నుండి కన్యాకుమారి వరకు సీఐఎస్ఎఫ్ కోస్టల్ సైక్లోథాన్ ర్యాలీ నిర్వహిస్తున్నారు ,సైక్లోథాన్ బృందం సోమవారం సూళ్లూరుపేట కు చేరుకోవడం తో వారికి శ్రీహరికోట అంతరిక్ష విభాగం, సూళ్లూరుపేట పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీకి ఘనస్వాగతం పలికారు. ఈ ర్యాలీ నేరుగా రాష్ట్ర సరిహద్దు లోని రామాపురం వద్ద ఉన్న జైన్ మందిర్ వద్దకు చేరుకుంది. అక్కడ ఇస్రో అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని సైకిల్ ర్యాలీ రాష్ట్ర సరిహద్దు దాటి వెళ్లడం జరిగింది. మార్చి 7వ తేదీన కలకత్తా నగరం నుండి ప్రారంభమైన ఈ సైక్లోథాన్ ర్యాలీ 9 రాష్ట్రాల గుండా, 25 రోజుల పాటు కొనసాగి, 6553 కిలోమీటర్లు పూర్తిచేసుకుని, మార్చి 31వ తేదీ నాటికి కన్యాకుమారిలో ఈ ర్యాలీ ముగుస్తుంది.

సముద్ర తీర ప్రాంతాల్లో కొత్త వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని, ఈ ప్రాంతాల ద్వారా ఇతర దేశాలకు చెందిన ఉగ్రవాదులు మన దేశంలోకి ప్రవేశించే అవకాశం ఉందని, దీనిపై అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యమని సిఐ.యస్.యఫ్. కమాండెంట్ సంజిత్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, కంట్రోలర్ శ్రీనివాసులు రెడ్డి, గ్రూప్ మేనేజర్ గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్పీ



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లాలో క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. క్రికెట్‌ను ఇష్టపడటం తప్పు కాదు, కానీ బెట్టింగ్ వ్యసనంగా మారితే జీవితం నాశనమవుతుంది. కొన్ని సార్లు, బెట్టింగ్‌లో ఓడిపోవడం కేవలం మీ జీవితాన్ని మాత్రమే నాశనం చేయదు, అది కుటుంబ సభ్యుల ప్రాణాలను కూడా తీసేస్తుంది. బెట్టింగ్ మాయలో పడితే, చివరికి కన్నీరు, బాధ, అప్పులు మాత్రమే మిగులుతాయని తెలిపారు. దేశంలో ఐపీఎల్ క్రికెట్ ప్రారంభమైన నేపథ్యంలో, బెట్టింగ్ కార్యకలాపాలు పెరిగే అవకాశముండటంతో బెట్టింగ్‌కు పాల్పడే వారిపై బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ప్రజలకు, ప్రధానంగా యువతకు ముఖ్యమైన హెచ్చరికలు చేశారు. క్రికెట్ అనేది భారతదేశంలో ఒక ఆట కంటే ఎక్కువ, ఇది ఒక భావోద్వేగం, ఒక సంస్కృతి. కానీ ఈ ఆటను ఆస్వాదించడం ఒకటైతే, దానిపై బెట్టింగ్ చేయడం మరొకటి. బెట్టింగ్ అనేది ఒక వినోదం కాదు, అది ఒక వ్యసనం, ఒక విష చక్రం, ఇది జీవితాలను నాశనం చేస్తుంది. బెట్టింగ్ వల్ల అనేక మంది ఆర్థికంగా నష్టపోయి, అప్పుల ఊబిలో పడుతూ, కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. కొన్ని కేసుల్లో తీవ్ర ఒత్తిడితో బెట్టింగ్‌లో భారీగా నష్టపోయిన వారు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా పోలీసులు క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే గ్యాంగ్‌లపై ప్రత్యేక నిఘా పెట్టారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. బెట్టింగ్ నిర్వహణ, ప్రోత్సాహించడం లేదా పాల్గొనడం నేరం అని హెచ్చరిస్తూ, బెట్టింగ్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రజలందరూ క్రికెట్‌ను కేవలం ఒక క్రీడగా ఆస్వాదించాలి, కానీ బెట్టింగ్ మాయలో పడకూడదు అని ఎస్పీ సూచించారు. క్రికెట్ చూసే ప్రతి ఒక్కరూ ఆటను ఆస్వాదించాలి, కానీ కొందరు దీన్ని అవినీతి మయమైన డబ్బు ఆడించే ఆటగా మార్చుకున్నారు. మ్యాచ్‌లో ఏ జట్టు గెలుస్తుందో, ఏ ఆటగాడు ఎంత స్కోరు చేస్తాడో, ఏ బౌలర్ వికెట్లు తీయగలడో అంటూ చిన్న మొత్తాలతో ప్రారంభమైన బెట్టింగ్, చివరకు అన్నీ కోల్పోయే స్థాయికి తీసుకెళ్తుంది. ఆర్థిక నష్టాలతో కుటుంబ జీవితాన్ని నాశనం చేసుకోవడం కాకుండా, బాధ్యతాయుతంగా జీవించాలని కోరారు. అధిక మొత్తంలో లాభాలు వస్తాయని నమ్మి బెట్టింగ్ మాఫియా వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, బెట్టింగ్ ముఠాల చేతిలో మోసపోయిన వారు ఫిర్యాదు చేస్తే నిందితులపై కేసు నమోదు చేస్తామన్నారు. బెట్టింగ్ సంబంధిత సమాచారం అందించిన వారి గోప్యతను కాపాడుతామని, నేరస్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న లేదా ప్రోత్సహిస్తున్న ఎవరి గురించి అయినా సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 లేదా చిత్తూరు పోలీస్ వాట్సాప్ నంబర్ 9440900005కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 95 ఫిర్యాదులు

**ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, నాగభూషణం**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ కే.రవి మనోహరాచారి నాగభూషణం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. తిరుపతి జిల్లా నలుమూలల నుండి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలను సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. 95 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కార మార్గం చూపవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.హేమంత్ ట్రైన్ ఐపీఎస్ సిఐలు శ్రీనివాసులు, జయచంద్ర, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, రవీంద్ర, శేఖర్‌బాబు, చిన్న గోవిందు, మురళీమోహన్ రావు, ఫిర్యాదు దారులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## క్షయ ఒక ప్రాణాంతకమైన అంటువ్యాధి

**సత్యవేడు, మేజర్ న్యూస్:** క్షయ వ్యాధి ఒక ప్రాణాంతకరమైన అంటువ్యాదని తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ సురేష్ చెప్పారు. ప్రపంచ టీబీ డే సందర్భంగా సోమవారం సత్యవేడు గ్రామ సర్పంచ్ మంజుల రమేష్ అధ్యక్షతన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ట్యూబర్ క్యూలోసిస్ క్రిములు వల్ల క్షయ వ్యాధి వ్యాపిస్తుందన్నారు. ఇది ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుందన్నారు.



మూడు వారాల కన్న దగ్గు,రక్తంతో కూడిన శేష్మం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలన్నారు.ఈ లక్షణాలు ఉన్నవారు వైద్య పరీక్ష నిర్వహించుకుని చికిత్స తీసుకోవాలన్నారు. అయితే టీబీ రహిత సమాజం కోసం ఈ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార సహాయంగా వెయ్యి రూపాయలు నగదును అందజేస్తున్నట్టు టీబీ యూనిట్ సూపర్వైజర్ అనూష పేర్కొన్నారు.తదనంతరం టీబీ మందులతో సకాలంలో చికిత్స పొంది వ్యాధిని నివారించడం తెలికని ప్రజలందరికీ కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.హరినాథ్, డా.సోహైల్, డా. ప్రేమ, బాలశివ, ల్యాబ్ సూపర్వైజర్ ప్రకాష్, దాసు కుప్పం ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం షణ్ముగనాద్, సచివాలయం ఏఎన్ఎంలు ఆశాకార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## భగత్ సింగ్ పోరాటం స్ఫూర్తి దాయకం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధనకు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల రాజీలేని పోరాటం యువతకు స్ఫూర్తి దాయకమని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పి.వెంకటరత్నం అన్నారు.సోమవారం స్థానిక నారాయణపురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా పి.వెంకటరత్నం మాట్లాడుతూ స్వాతంత్ర సాధన కోసం హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఆర్మీ స్థాపించి భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ పోరాటాలు చేశారన్నారు.స్వాతంత్ర సమరయోధులపై బ్రిటిష్ ప్రభుత్వ మారణకాండను వ్యతిరేకిస్తూ వారు చేసిన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయక మన్నారు.స్వాతంత్రం ద్వారా దేశంలో రాజకీయ అధికార మార్పిడి జరిగిందే తప్ప భగత్ సింగ్ ఆశయం మేరకు దోపిడీ లేని సమాజం అవతరించలేదన్నారు. నేటి మతోన్మాద దుశ్చర్యల పాలన అంతమయ్యే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఆయన చెప్పారు. పిడిఎస్యు జిల్లా కార్యదర్శి హెచ్.లోకేష్ మాట్లాడుతూ నేటి యువతరం 23 ఏళ్లకే పక్కసారి పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యువతను నిర్వీర్యం చేయడం వెనుక రాజకీయ స్వార్థం ఉందని ఆరోపించారు.భగత్ సింగ్ మీరోచిత జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.భగత్ సింగ్ ఏ లక్ష్యంతో అయితే స్వాతంత్ర పోరాటం చేశారో,ఆ స్వాతంత్రం నేటికీ అందలేదన్నారు.భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఆశయ సాధన కోసం పిడిఎస్యు రాజీలేని పోరాటాలను చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నగర కన్వీనర్ పి.లోకేశ్వర్,పిఓడబ్ల్యు జిల్లా కన్వీనర్ ఎం.అరుణ,ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ తిరుపతి నగర అధ్యక్షురాలు ఆర్.సుజాత,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ లైన్ మెన్ భౌతికకాయానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాళి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం కృష్ణాపురంకు చెందిన విద్యుత్ శాఖ రిటైర్డ్ లైన్ మెన్ పి.నరసింహ(85) అనారోగ్యంతో మరణించారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం ఉదయం 10 గంటలకు కృష్ణాపురం లోని నరసింహ స్వగృహానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి నివాళి అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, లైన్ మెన్ ఆత్మకు శాంతి కలగాలని, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్. ఎం. సురేష్, మాజీ ఎంపీపీ మురళి, అరనియార్ ఆయకట్టు సంఘం శెల్వరాజ్, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షలను పరిశీలించిన సీఐ హనుమంతప్ప

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలను సిఐ హనుమంతప్ప సోమవారం పరిశీలించారు. కార్వేటినగరం రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కత్తెరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలను ఆయన పరిశీలించారు.

## శ్రీ సంపతీశ్వర దేవస్థానంనకు మట్టి కుండలు విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** చిత్తూరు ఉమ్మడి జిల్లాలో సీకేవీన్ ఛానల్ అధినేత మాజీ శాసన సభ్యులు సీకే బాబు పుట్టినరోజు సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో సంజాకులు బాలు ఆధ్వర్యంలో పానీయాలు సేవించి పాత్రను కొండను పానగల్ సంపత్ ఈశ్వర స్వామి వారికి విరాళంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా మానవసేవే మాధవ సేవగా గుర్తించి సమాజంలో జరుగుతున్న కుళ్ళు కుతంత్రాలను వెలుగులోకి తెచ్చే సికేవీన్ ఛానల్ స్థాపించిన నాయకుడు మాజీ సికె. బాబు పుట్టినరోజు సందర్భంగా వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని మట్టి కుండను, అతి పురాతనమైన ఆలయానికి శ్రీ సంపత్ ప్రదేశ్వర ఆలయానికి శ్రీకాళహస్తి సికేవీన్ రిపోర్టర్ బాలసుబ్రమణ్యం మట్టికుండను అందజేశారు.



# క్షయ వ్యాధి నివారణ సమాజిక బాధ్యత

**నగరి, మేజర్ న్యూస్:** ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా జాతీయ క్షయ నిర్ములన కార్యక్రమం నగరి ప్రాంతీయ వైద్యశాలలో అవగాహనా ర్యాలీ నిర్వహించడం జరిగింది . డాక్టర్ మంజుల, ఆర్ ఏం ఓ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ సమాజిక బాధ్యత, మన అందరి పంతం టీబీ అంతం, టీబీ ఓడిపోతుంది దేశం గెలస్తుంది. టీబీ ఒక అంటువ్యాధి ముఖ్యంగా పేద ప్రజలుకు, అధిక జనాభా, మురికి వాడలలో నివసించే ప్రాంతంలో వున్నవారికి ఈ వ్యాది ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది ఈ వ్యాధి గ్రాస్తులు దగ్గినపుడు లేదా తుమ్మునపుడు తుంపరులు దొర గాలిలో సూక్ష్మ క్రీములు కలిగి వ్యాధి ఆరోగ్యవంతులకు వ్యాపింపజేస్తుంది టీబీ వ్యాధి లక్షణాలు రెండు వా రాలకు మించి ఉండటం దగ్గినపుడు రక్తం పడటం, తరుచుగా జోర్వం రావటం, ఛాతిలో నొప్పి రావటం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వాటి లక్షణాలు ఉంటే నగరి ఆరోగ్యం కేంద్రంలో డాక్టర్‌ను సంప్రదించి టీబీ వ్యాధికి సంబందించిన గాళు ్పరీక్షలు (ఆర్ టి పీ సి ఆర్)మరియు కావలిసిన మందులు ఉచితంగా లభించును మరియు టీబీ రోగి మందులు వాడు సమయంలో పోషకాహారం తీసుకొనుటకు నెలకు 1000 రూపాయలు మీ బ్యాంకు అకౌంట్ జామచేయడం జారుగును టీబీవ్యాధికి మరిన్ని వివరాలుకు మీ దగ్గరలోని ఆరోగ్య కేంద్రంలోను, అంగన్వాడీ కేంద్రాలోనూ, ఆరోగ్య కార్యకర్తలును,సంప్రదించండి అని తెలియజేశారు ప్రజలు అందరు టీబీ వ్యాధి పై శ్రద్ధ వహించండి టీబీ రహిత భారత్




సహకరించండి , టీబి వ్యాధిని దాచాకూడదు టీబీని ఓడించాలి టీబీ వ్యాధినిఅధికామిచడం మీ బాధ్యత టీబీ వ్యాధికీ వెతిరేకమైన పోషకాహారం అదే బలమైన ఆయుధం ముందు గానే పరీక్షలు చేసుకోవడం వలన టీబీ నుండి జీవితాన్ని రక్షించుకోవచ్చు ఆలస్యం చేయకండి ఈ కార్యక్రమంలో డాక్టర్. ప్రవీణ డాక్టర్.కార్తికేయన్, డాక్టర్. లోకేష్,డాక్టర్.జయంత్,డాక్టర్. మహేష్,డాక్టర్.చిన్ని గణేష్,డాక్టర్.స్పందన,భారతి, నర్సింగ్ సూపెరడెంట్ రాజారత్నం, హెడ్ నర్స్.ఆముదా, మాదవి, ఆదిలక్ష్మి, దేవకృప, శ్రీలక్ష్మి,గోమతి,పాండు మరియు టీబీ యూనిట్ స్టాఫ్.పవన్, టీబీ సూపెర్వైసర్ కుమారి ప్రేమ, రమేష్ మరియు డాక్టర్ లు, స్టాఫ్ నర్సలు,శానిటేషన్ వర్కర్స్, ఇతర వైద్య సిబంది పాల్గొన్నారు.

## మాల మాదిగలు విభజన పార్లమెంటుకు మాత్రమే చట్టం చేసే హక్కు ఉంది

**- మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరు చెంగయ్య**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు అధారమేదీ! జనాభా లెక్కలు తీయలేదు. కులగణన జరగలేదు. అయినా కుల విభజన ఏలా చేస్తారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరు చెంగయ్య ప్రశ్నించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీవర్గీకరణ పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. జనాభా లెక్కలు, కులగణన జరిగి పదేళ్లు గడిచింది. ప్రస్తుత లెక్కలు తీయక ముందే ఏ అధికారంతో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి ముందుకొస్తారని నిలదీశారు. ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన ఒప్పందం మేరకు ఇప్పుడు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలును తెరమీదకు తెచ్చారని ఆరోపించారు. పార్లమెంటులో మాత్రమే చట్టం చే సే హక్కు ఉందని తప్ప ఇంకెక్కడా లేదన్నారు. ప్రధాని మోదీ కనుసన్నల్లోనే సాగుతున్న వర్గీకరణ కుట్రలకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నడుస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా




దేశంలో ఎక్కడా లేని విధంగా దక్షిణాదిలో కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే ఎందుకు ఎస్సీ వర్గీకరణకు ఉత్సాహం చూపారని ప్రశ్నించారు. వర్గీకరణతో ఎస్సీల్లోని మాలలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధిక జనాభా కలిగిన మాలలను తక్కువ శాతం చూపడంలోనే కుట్ర కనిపిస్తోందన్నారు. మాలల ఓట్లతోనే ఎప్పుడూ లేని సీట్లను ఈ రోజు దక్కించుకుని విభజన ద్వారా ఎస్సీలలో చిచ్చు పెట్టడానికి కుట్ర చేస్తురని పేర్కొన్నారు. ఈ కుట్రలు, కుతంత్రాలకు తలొగ్గే పరిస్థితి లేదన్నారు. మాలల సత్తా ఏమిటో చూపించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మాలలను చైతన్య పరచి మహా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా పునరాలోచించుకుని జనాభా లెక్కలు తీసి, కులగణన జరిగిన తర్వాత ఆ ప్రాతిపదికన అమలు చేయడం ద్వారా సమన్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాలల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. నాడు వర్గీకరణ చేయమని మాట ఇచ్చిన చంద్రబాబు రాష్ట్ర విభజన అనంతరం మాలల మద్దతుతో అధికారంలోకి వచ్చారని తెలిపారు. ఆ మాట ప్రకారం ఆ సమయంలో విభజన మాట ఎత్తని చంద్రబాబు ఇప్పుడు ప్రధాని మోదీ సూచనలతో ముందుకు కదిలారని చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మాలల సత్తా చూపించి ఎకికక్కడ మాల వాడల్లో తిరగనీయకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ వర్గీకరణను అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి చింతా రాజేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగిల ధర్మయ్య, దళిత మహాసేన రాష్ట్ర నాయకులు తలారీ శ్రీనివాసులు, నాయకులు సుదర్శనరావు, అత్తివరం మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఈద్గాలు, షాదీ మహల్ పరిశుభ్రం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు బొజ్జల కుటుంబం చల్లగా ఉండాలని అల్లాని దువా చేస్తాం శ్రీకాళహస్తిలో ఈదులగుంట ఈద్గా మైదానంలో ముస్లింలకు పవిత్రమైన నమాజ్ వాల్ కట్టించడం ముళ్లపదలతో నిండి ఉన్న స్థలాన్ని క్లీన్ చేసి ఇవ్వడం జరిగింది. పాడు పడిపోయిన విధంగా ఉన్న షాదీ మహలను అందంగా రంగులతో లైటింగ్ తో సిమెంట్ మరమ్మతులు చేయించి ఇవ్వడం జరిగింది. గతంలో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో ముస్లిం సోదరులకు 2ఈద్గా స్థలాలు. 4షాది మహల్. బర్రెల గ్రౌండ్ కాంపౌండ్ వాల్స్. ఈద్గా కాంపౌండ్ వాల్స్. అనేక అభివృద్ధి జరిగింది. ఆ తర్వాత గతంలో రాజకీయ నాయకులు ముస్లిం సోదరులుకు పట్టించుకున్న దాఖలు లేవు. ఆయన తనయుడు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముస్లింల అభివృద్ధి కొరకు అసెంబ్లీలో ముస్లిమ్స్ బాధల గురించి స్పీకర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి. నారా లోకేష్ కి. మైనారిటీ మంత్రి ఫరూక్ కి ఈద్గ్.షాది మహల్. గురించి అనేక ఇబ్బందులు గురించి వివరించడం జరిగింది. ముస్లిమ్స్ ఇబ్బందులు గుర్తించిన ఏకైక వ్యక్తి మా ఎమ్మెల్యే అని. అభివృద్ధి పనులు జరిపించడం శ్రీకాళహస్తి ముస్లింలకు ఆనందంగా ఉందని ఈ రంజాన్ నెలలో ఆయన పేరుతో ప్రతి ముస్లిం సోదరుడు అల్లాను దువా చేస్తామని ఆయన చల్లగా ఉండాలని కోరుకుంటామని తెలిపారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో. రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి. షాకీర్ అలీ. జామియా మసీద్ అధ్యక్షులు. బిఎస్. అక్రం సాహెబ్. గవర్నమెంట్ ఖాజీ. మున్నా సాహెబ్. హఫీజ్.రెహనా.పట్టణ మైనార్టీ అధ్యక్షులు. షఫీ. మాజీ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్. ఖాదర్ బాషా. ఖలీల్ భాషా16 వవార్డు అధ్యక్షుడు. మీర్జా. ఐటిడిపి.ఖాదర్.17వార్డు బూత్ ఇంచార్జ్.సాజిద్. ఆరిఫ్. అంజద్ భాష. తాజుద్దీన్. రషీద్. నయీమ్. జావిద్. తదితర మైనార్టీ నాయకులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## బెట్టింగ్ వద్దు విలువైన జీవితమే ముద్దు... ఎస్సై సుమన్



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** క్రికెట్ బెట్టింగ్లు వద్దు విలువైన జీవితమే ముద్దు అని ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ అన్నారు సోమవారం ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై సుమన్ మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగ్ మాయలో పడితే విలువైన జీవితాన్ని కుటుంబాన్ని భవిష్యత్తును కూల్చేస్తుంది తెలిపారు క్రికెట్ ను కేవలం ఒక క్రీడగా ఆస్వాదించాలి కానీ బెట్టింగ్ మాయలో పడకూడదు.. అలాగే క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే గ్యాంగ్లపై ప్రత్యేక నిఘా పెట్టామని ఎవరైనా బెట్టింగ్ కు పాల్పడిన క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే గ్యాంగ్గా ఉన్నట్లు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం వారు జైలుకే పరిమితం అయ్యేలా చూస్తామని తెలియజేశారు.. ఎస్ ఆర్ పురం మండలంలో ఎక్కడైనా బెట్టింగ్ గ్యాంగ్ ఉన్నట్లు తెలిస్తే 9440900692 కు తెలియజేయాలని ఎస్సై సుమన్ తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలతో సంపూర్ణ ఆరోగ్యం



**ఎస్ఆర్ పురం, మేజర్న్యూస్:** రసాయనాలు వాడకుండా ప్రకృతిలో లభించే ఆకుల తో తయారుచేసిన కషాయాలు , దేశవాలి గోవు నుంచి సేకరించిన గోమయం గోమూత్రం ద్వారా తయారు చేసుకునే ద్రవ జీవామృతం, ఘనజీవామృతం, పంచగవ్య, అటవీ చైతన్యం, ల్యాబ్ లాంటి వాటిని ఉపయోగించి పండించడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని ఐసిఆర్పి సౌందర్య అన్నారు. ఏపీసీ యన్ఎఫ్ ద్వారా పండించిన కూరగాయలను సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట స్టాల్ ఏర్పాటుచేసి విక్రయించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ లోకనాథ పిళ్లై ఎంపీడీవో మోహన్ మురళి ,వ్యవసాయ అధికారి నర్మదా మండల స్థాయి అధికారులకు కూరగాయల స్టాల్ ను ప్రారంభించారు. ఈ కూరగాయలు వాడడం వల్ల కలిగే లాభాలను వివరించారు .అనంతరం తాసిల్దార్ లోకనాథ పిళ్ళై జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏపీ సీఎం అఫ్ వాసు తో మాట్లాడి ప్రకృతి వ్యవసాయాన్ని మండలంలో అన్ని పంచాయతీలలో అమలు చేయాలని కోరారు.

## ప్రజా సమస్యలపై మున్సిపాలిటీ వద్ద ధర్నా



**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ప్రజా సమస్యలపై సిఐటియు పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్తా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 24వ తేదీన ప్రజా చైతన్య యాత్ర సమస్యల పైన ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. పట్టణా గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారులను కలవడం జరుగుతుందన్నారు. ఇక్కడ పరిష్కరించకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కూడా ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోఈశ్వర, రాజా, జయంతి, లక్ష్మయ్య, శ్రీరామయ్య, శేఖర, రత్నమ్మ సరోజమ్మ ఖైరునిషా, లలిత, గీత మొదలగు వారు పాల్గొన్నారు.

## రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితకి జన్మదిన శుభాకాంక్షలు.

ఇంతింతై వటుడింతై అన్నట్టు ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని అంచెలంచెలుగా ఎదిగి తెలుగుదేశం పార్టీలో తిరుగులేని శక్తిగా సుస్థిర స్థానం సంపాదించుకొని తన ప్రతిభాపాటవంతో రాజకీయంగా సామాజికంగా అందరి మన్ననలు చూరగొన్న నాయకురాలు హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితకి రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు డి.పద్మనాభరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తన అభిమానాన్ని ఔన్నత్యాన్ని చాటుకొన్నారు... ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవ దేవుడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించారు.



## ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో అన్ని ఏర్పాట్లు చేయండి

**- ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఉదయాన్నే ప్రారంభించి 11 గం.ల కల్లా పూర్తి చేయాలి**

**- ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లా లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో షేడ్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు తదితర ఏర్పాట్లు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, పెద్ద వయస్సు వారు 60 సం.పై బడిన వారు మధ్యాహ్నం 12 తర్వాత బయట తిరగకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ హాల్ నందు హీట్ వేవ్స్ పై



అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందు వలన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఉదయాన్నే ప్రారంభించి 11 గం.ల కల్లా పూర్తి చేయాలని, ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో షేడ్, త్రాగు నీరు, ఓ ఆర్ఎస్ పాకెట్లు, మెడికల్ కిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికా రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పెద్ద వయస్సు వారు 60 సం. పైబడిన వారు మధ్యాహ్నం 12 గం.ల పైన బయట తిరగరాదని, వడ దెబ్బ తగిలే అవకాశం ఉంటుందని అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే పిహెచ్సి, సిహెచ్సి లందు తగినంత ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐ వి ఫ్లూయిడ్స్, మందులు తగినంత స్టాక్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో పిసీపీఎన్డీటీ చట్టంను పటిష్టంగా అమలు చేయాలి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి ఆర్డీవో బి. రామ్మోహన్ ఆధ్వర్యం లో , పిసీపీఎన్డీటీ చట్టం అమలులో భాగంగా ఉప జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం ఉప జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం రెండింటినీ కలిపి సంయుక్త సమావేశాన్ని RDO చాంబర్ నందు సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుపతి డివిజన్ పరిధి లోని కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (PHC) పరిధిలో లింగ నిష్పత్తి (Sex Ratio) తక్కువగా ఉందని పేర్కొనడం జరిగింది. ఈ ప్రాంతాల్లో బాలికల ప్రాధాన్యత పై అవగాహన కల్పించడం ద్వారా పుట్టబోయే అమ్మాయిల శాతాన్ని మెరుగుపరచాలని, లింగ నిష్పత్తిలో అసమాన్యతను తగ్గించాలని ఆదేశించారు. అదనంగా, తిరుపతి డివిజన్ పరిధిలో కఠినంగా డికాయ్ ఆపరేషన్లు (Decoy Operations) తనిఖీలు (Inspections) నిర్వహించాలని ఆర్డీవో సూచించారు. ఎలాంటి స్కాన్ సెంటర్ అయినా లింగ నిర్ధారణ (Sex Determination) చేస్తున్నట్లు తెలిస్తే, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కాన్ సెంటర్లు, ఆసుపత్రులు నర్సింగ్ హెూమ్లు నిర్వహిస్తున్న వారు తప్పనిసరిగా డీఎంహెచ్ఓ (DMHO) అనుమతి తీసుకోవాలని ఆర్డీవో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎఒ రురీన్సీ లక్ష్మి, డిప్యూటి డిఎమ్ హెచ్ ఓ డాక్టర్ మురళీ కృష్ణ, డిప్యూటి డెమో కిరణ్ కుమార్, లీగల్ అడ్వైసర్ ఇంద్రాణి కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పై మెగా ర్యాలీ

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పై మెగా ర్యాలీ సోమవారం తిరుపతి ఎస్.వి. మెడికల్ కాలేజ్ నుండి రుయా ఆసుపత్రి వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సంవత్సరము టిబి దినోత్సవం యొక్క అంశం ఏమనగా "అవును టిబిని అంతం చేయగలం అంకితం, పెట్టుబడి, అందించు సేవలతో "ఈ భారీ ర్యాలీ ప్రారంభించ బడినది. క్షయ నివారణ మన అందరి భాధ్యత' క్షయ రహిత సమాజం మన అందరి ధ్యేయం' ' చేయి చేయి కలుపుదాం క్షయ వ్యాధిని అరికడదాం' వంటి నినాదాలతో ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం భువన విజయం మెడికల్ కాలేజి ఆడిటోరియంలో వరల్డ్ టి బి డే పై సమావేశము నిర్వహించ బడినది. పలువురు వక్తలు క్షయ వ్యాధి నిర్ధారణ, చికిత్స తదితర అంశాల గురించి ప్రసంగించారు. ఈ సంవత్సర కాలంలో టిబి వ్యాధి నివారణ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి టి. బి. ముక్త భారత కార్యక్రమం లో ఎంపికైన



24 పంచాయతీలకు అవార్డ్స్ ప్రధానం జరిగినది. ఈకార్యక్రమంలో రుయా హాస్పిటల్ టిబి సిడి డిపార్ట్ మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బారావ్, ఎస్.వి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్, డి ఎల్ ఎ టి ఓ డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ ప్రేమానంద్ రిటైర్డ్ ప్రొఫెసర్ టిబిసిడి డిపార్ట్ మెంట్ డాక్టర్ శ్రీ హరి రావ్, డాక్టర్ రవిరాజు అడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ పభుత్వేతర సంస్థ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, స్వచంద సేవా సంస్థలు పాల్గొన్నారు.

## డిబిటి-బిల్డర్, SPMVV స్పాన్సర్డ్ వన్ డే వర్క్ షాప్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** డిబిటి-బిల్డర్ (BT-BUILDER%) ప్రాజెక్టు (లెవెల్-I) టీమ్-I, టీమ్-III, SPMVV సంయుక్తంగా 2025 "అనిమల్ ఎక్స్పెరిమెంటల్ స్కిల్స్ ఇన్ బియోమెడికల్ రీసెర్చ్-మెథడ్స్, ఎథిక్స్ అండ్ ఇన్నోవేషన్స్" అనే అంశంపై



డిబిటి-బిల్డర్ పథకం ఆధ్వర్యంలో ఒక వర్క్షాప్ను నిర్వహించింది. ఈ వర్క్షాప్ ప్రారంభ సమావేశం SPMVVలోని సావేరి గెస్ట్ హౌస్లో జరిగింది. ప్రొఫెసర్ శ్రీదేవి, ప్రాజెక్టు పరిశోధకులు, జీవవైద్య శాస్త్రాలు బయోటెక్నాలజీలో ఉన్నత పరిశోధనను ప్రోత్సహించడానికి, సామర్థ్యాభివృద్ధి, ఆవిష్కరణాత్మక పరిశోధన పద్ధతులు నైతిక ప్రవర్తనలను కేంద్రీకరించిన డిబిటి-బిల్డర్ ప్రాజెక్టు గురించి పరిచయం ఇచ్చారు. ప్రొఫెసర్ రజిత, కన్వీనర్ కో-PI, ఈ వర్క్షాప్ యొక్క ప్రధాన ఉద్దేశం జీవవైద్య పరిశోధనలో జంతు ప్రయోగ మోడల్స్ను, వాటి పద్ధతులు, నైతికత మరియు ఆవిష్కరణలను సమగ్రంగా అవగాహన చేసుకోవడం అని తెలిపారు.కీ నోట్ స్పీకర్ ప్రొఫెసర్ సురేష్ కుమార్, ఎస్వి వేటినరీ యూనివర్సిటీ, తిరుపతి, శస్త్రచికిత్స మరియు రేడియాలజీ విభాగం ప్రొఫెసర్ మరియు హెడ్, జంతు ప్రయోగాల చుట్టూ నైతిక ప్రమాణాలపై ప్రసంగించారు. జంతు సంక్షేమం జీవవైద్య పరిశోధనలో అనుసరించాల్సిన నైతికతపై తన ప్రసంగంలో ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. SPMVV రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని ప్రెసిడెంటిల్ రిమార్క్స్ ఇచ్చారు. టెక్నికల్ సెషన్లలో డాక్టర్ రమేష్, మద్రాస్ వెటినరీ కాలేజ్, చెన్నై, వెటినరీ ఫార్మకోలాజీ టాక్సికాలజీ విభాగం ప్రొఫెసర్ హెడ్, స్టాటిస్టిక్స్, శాంపిల్ సైజు నిర్ధారణలో పరిశోధకులు జంతు ఉపయోగాన్ని కనిష్టంగా ఉంచడానికి బాగా ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. ప్రొఫెసర్ వినయ్ కుమార్, సవితా మెడికల్ కాలేజీ, హాస్పిటల్, చెన్నై, జంతు నైతికత అనేది జీవవైద్య పరిశోధనలో ఉత్పత్తి అభివృద్ధిలో ముఖ్యమైనవని, జంతు ప్రయోగాలు నిర్వహించేటప్పుడు, వాటి పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవడం, బాధను తగ్గించడం, వాటిని సంక్షేమంగా ఉంచడం చాలా అవసరమని వివరించారు. డాక్టర్ డి. సుజాత, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ, SPMVV, ప్రయోగాలలో ఉపయోగించే జంతు సంఖ్యను తగ్గించేందుకు సమర్థవంతమైన పద్ధతులను ఉపయోగించడం గురించి వివరించారు.ఈ వర్క్షాప్ లో కో-కన్వీనర్స్ ప్రొఫెసర్ మమత (కో-PI-III), ప్రొఫెసర్ విద్యావతి, ప్రొఫెసర్ ఇందిరా మజిబ్, డాక్టర్ డి. సుజాత, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నాకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** అధికార పార్టీ నాయకుల నుండి తనకు ప్రాణహాని పొంచి ఉందని, రక్షణ కల్పించాలని బాధితుడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు సోమవారం ఫిర్యాదు చేశారు. బాధితుని కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రొంపిచెర్ల మండలం గానుగ చింత గ్రామపంచాయతీ, వంకమద్ది వారి పల్లికి చెందిన ఉమాపతి రెడ్డి అదే గ్రామానికి చెందిన అధికార పార్టీకి



చెందిన కొందరికి గడ్డి పందిరి విషయమై వివాదం నడుస్తుందని తెలిపారు. 100 సంవత్స రాలుగా గడ్డి వామి పందిరి వేసుకొని మా అనుభవంలో ఉందన్నారు. అయితే పార్టీ ముసుగు లో కొందరు తన పందిరిని కూల్చి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. సర్వే నెంబరు 128-2, 129లలో గ్రామంలో అందరికీ భాగాలు వున్నాయని కొలతలు వేసి వారికి వస్తే తీసుకోమని చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. దౌర్జన్యంగా ఆక్రమించు కోవాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తనకు అధికార పార్టీ నాయకుల నుంచి ప్రాణహాని ఉందన్నారు. తనకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలని కలెక్టర్, ఎస్పీలను వేడుకున్నారు.

## పేదల సేవే పరమార్థం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం పేదల సేవే తన పరమార్థమని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళ హస్తి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పా రు. వేసవిని పురస్కరించుకుని రేణిగుంట మండలం గుత్తివారిపల్లె ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం 176మంది విద్యార్థులకు ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ



చేశారు. డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... వైద్యుల సూచనల మేరకు తాను శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చదివే విద్యార్థులకు ఓఆర్ఎస్, గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వీటి వలన విద్యార్థులు వడదెబ్బ బారిన పడకుండా ఉంటారని కోటేశ్వరబాబు అభిప్రాయపడ్డారు. ఈ నాలుగు మండలాల్లో రెండు వేల మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేయాలని తాను లక్ష్యంగా ఎంచుకున్నానన్నారు. పేదలకు సేవ చేయాలనే ఆశయంతో ఈ కార్యక్రమం చేపట్టానన్నారు. ఈ సేవలో ఉన్న సంతృప్తి ఎందులో లేదన్నారు. భవిష్యత్తులో పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని కోటేశ్వరబాబు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** ప్రపంచక్షయవ్యాధిదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఎస్వీ నర్సింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షేర్లి షారోస్ ఆధ్వర్యంలో పూతలపట్టు ఉన్నత పాఠశాలలో ప్రోగ్రాం నిర్వహించారు. ఎస్వీ నర్సింగ్ కళాశాల విద్యార్థులు బొమ్మలాట ద్వారా క్షయ వ్యాధి నివారణ పై అవగాహన కల్పించారు. టీబి వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాధి యొక్క లక్షణా



లు, నివారణ చర్యలు డాట్స్ చికిత్స గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవి ప్రియఎస్ వి కళాశాల అధ్యాపకులు. ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 9 సమస్యలు

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సమస్యలపై ప్రజలు 9 అర్జీలు అందజేశారు. ఈ అర్జీలను పరిశీలించి పూతలపట్టు తహసీల్దార్ రమేష్‌బాబు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీ లించి సత్వరం పరిష్కరించడానికి పక్కాగా చర్యలు చేపట్టాలని వీఆర్వోలకు ఆదేశించారు రైతుతో విఆర్ఓ సమక్షంలో తహసీల్దార్ రైతులు ఇరు వర్గాల సమస్య విచారించి న్యాయం చేస్తామన్నారు. వీఆర్వోలు చొరవ చూపాలని, లేదంటే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



## హెూంమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు

**సత్యవేడు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళానేత, తిరుగులేని నాయకురాలు, రాష్ట్ర ప్రజల ఉషాకిరణం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి హెూంమినిష్టర్ వంగలపూడి అనితకు, సత్యవేడు చంద్రుడు, నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు సోమవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి దివ్యాశీస్సులతో కలకాలం ప్రజా సేవలో, ప్రజల నాయకురాలిగా వర్థిల్లాలని, ఆయురారోగ్య అష్టైశ్వర్యములతో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నానని తెలిపారు.



## భూగర్భ డ్రైనేజీ మరమ్మతులతో వాహనాల రాకపోకలకు అంతరాయం

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని తిరుమల బైపాస్ రోడ్డులోని 47వ నంబర్ పిల్లర్ వద్ద భూగర్భ డ్రైనేజీ కాలువ మరమ్మత్తులు చేయనుండడం వలన వాహనాల రాక పోకలకు అంతరాయం కలగనుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమల బైపాస్ రోడ్డులోని ఎస్.కే.ఫాస్ట్ ఫుడ్ సమీపంలోని 47వ నంబర్ పిల్లర్



వద్ద భూగర్భ డ్రైనేజీ కాలువల లీకేజి రావడం జరిగింది. ఈ పైప్‌లైన్ పూర్తి తవ్వి మరమ్మత్తులు చేపట్టాల్సి ఉంది. ఈ పనులు సుమారు ఐదు రోజులపాటు జరగను న్నాయి. ఈ ఐదు రోజులపాటు వాహనాల రాకపోకలకు అంతరాయం కలగనుంది. కావున వాహన చోదకులు, ప్రజలు సహకరించాలని కమిషనర్ ఆ ప్రకటనలో కోరారు. ఈ మరమ్మత్తు పనులను పోలీసు అధికారులతో కలసి మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ. లలిత పర్యవేక్షిస్తున్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

### సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ
### సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. సీఎం సహాయనిధి బాధిత కుటుంబాలకు భరోసాగా నిలుస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వత సూళ్లూరుపేట నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి ద్వారా రూ 73.50లక్షలు బాధితులకు అందించడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేశారు. నాయుడుపేట పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద 19మంది బాధిత కుటుంబీకులకు చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్డులను నాయకులు, కార్యకర్తలకు అందజేశారు. సీఎం సహాయనిధి బాధిత కుటుంబాలకు భరోసాగా నిలుస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వత సూళ్లూరుపేట నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి ద్వారా రూ 73.50లక్షలు బాధితులకు అందించడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేశారు. నాయుడుపేట పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద 19మంది బాధిత



కుటుంబీకులకు చెక్కులను టీడీపీ జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సీఎం సహాయనిధి కోసం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంటే నేడు అనారోగ్యం బారినపడి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న వారికి సీఎం సహాయనిధి చెక్కులను అందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం టీడీపీ సభ్యత్వ నమోదు కార్డులను పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందజేశారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ కౌన్సిలర్లు

### తెదేపాలో చేరిన కౌన్సిలర్లు, వైకాపా నేతలు
### అభివృద్ధి అజండాతో టీడీపీ చేరికలు
### పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కూటమి అంటే అభివృద్ధి.. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని ఆశించి ఈరోజు వైసీపీ కౌన్సిలర్లు టిడిపిలోకి చేరుతున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు, నాయకులు సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీలో చేరి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డు కౌన్సిలర్లు మల్లు నీరజ, ఆబోతుల మస్తానమ్మతో పాటు జువ్వలపాళెం తొప్పాని వెంకటరమణయ్య, వైసీపీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కరీంబాయి చెంచయ్య, ఆబోతుల బాబు, చమటం రాజేష్ పెమ్మారెడ్డి హరిరెడ్డిలు తెలుగు దేశం పార్టీలో చేరారు. టీడీపీ కార్యాలయంలో వీరికి సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, టీడీపీ జిల్లా అధ్యక్షులు గొల్లా నరసింహయాదవ్ల పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వా నించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు, నాయకులు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డు కౌన్సిలర్లు మల్లు నీరజ, ఆబోతుల మస్తానమ్మతో పాటు జువ్వలపాళెం తొప్పాని వెంకటరమణయ్య, వైసీపీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కరీంబాయి చెంచయ్య, ఆబోతుల బాబు, చమటం రాజేష్ పెమ్మారెడ్డి హరిరెడ్డిలు తెలుగు దేశం పార్టీలో చేరారు. టీడీపీ కార్యాలయంలో వీరికి సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, టీడీపీ జిల్లా అధ్యక్షులు గొల్లా నరసింహయాదవ్ల పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వా నించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలువురు వైఎస్సార్ కాంగ్రెస్పార్టీని వీడి టీడీపీలో చేరుతున్నారన్నారు. సూళ్లూరు పేట నియోజకవర్గంలో కూడా వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రమణ్యం, ఏఎంసీ మాజీ చైర్మన్ శిరసనంబేటి విజయ భాస్కర్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ 786రఫీ, నాయకులు కట్టా వెంకట రమణా రెడ్డి, సన్నారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెలవల రాజేష్, సంచి కృష్ణయ్య, వేమసాని శ్రీనివాసులునాయుడు, పసల గంగాప్రసాద్, పసల చెంగయ్య, ఉగ్గుమూడి భాస్కర్‌రెడ్డి, చెవూరు చెంగయ్య, కాపులూరు చక్రపాణి, అవధానం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



